# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 219 | మంగళవారం 05-08 -2025 | పేజీలు : 12 | వెల-3




## హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా తుహిన్‌కుమార్ ప్రమాణం

ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూ ర్తిగా జి.తుహిన్ కుమార్ సోమవారం ప్రమాణం చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ ్సింగ్ ఠాకూర్.. ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా, ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, తుహిన్‌కుమార్ కుటుంబ సభ్యులు, అదనపు ఏజీ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వైవీఎసబీజీ పార్థసార?థి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, రిజిస్ట్రార్‌లు పాల్గొన్నారు.





# రైతు కంట కన్నీరు

**బలమైన కార్తెలు వెళ్లిపోతున్నా... జాడ లేని వాన**
**ఎదగకుండానే పూతకొచ్చిన పత్తి చేలు**
**వర్షాల్లేక ఎండిపోయి గడ్డి మొలిచిన బావులు**
**నీరు లేక వెలవెలబోతున్న చెరువులు**

2లో

సీజన్ తొలిరోజుల్లో మురిపించిన వరుణుడు తర్వాత కానరాకుండా పోవడంతో రైతుల్లో నైరాశ్యం నెలకొంది. చినుకమ్మ జాడ ఇవ్వాళో, రేపో కానరాకుండా పోతుందానని ఎదురు చూస్తు న్న కర్షకుల కళ్లలో కన్నీరు తప్ప, ఆనందం లేదు. వేసిన విత్తనాలు వాడిపోయి, తిరిగి వేసినా మొలకెత్తుతాయో లేదో తెలియక ఆందోళన చెందుతున్నారు. చెరువులు, కుంటలు, బావుల ద్వారానైనా సాగు చేద్దామంటే అందులోనూ నీరు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా యి. వర్షాకాలం ప్రారంభమై సుమారు రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క భారీ వర్షమైనా కురువలేదు. చెరువులు, కుంటలు నీరు లేక వెలవెలబోతున్నాయి. జిల్లాలో చెప్పుకోదగిన ప్రాజెక్టులు లేకపోవడంతో వర్షాధారంపైనే పం టలు సాగవుతున్నాయి.

## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

**చిత్తూరు జిల్లాలో తొలి ఆపరేషన్ కుంకీ విజయవంతం**
**పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు**
**సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్**
**ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ సిబ్బందికి అభినందనలు**
**కుంకీలను ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు**



2లో

ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి

## కాళేశ్వరం రిపోర్టు'పై కేబినెట్ లో చర్చ: సీఎం రేవంత్ ప్రెస్ మీట్

హైదరాబాద్ సచివాలయం( పల్లె వెలుగు ) ఆగస్టు 4 :
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, అక్రమాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై తెలంగాణా కేబినెట్ సోమవారం చర్చించింది. జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ ముందుంచారు. కమిషన్ నివేదిక సారాంశాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఈ నివేదికపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం లోతుగా చర్చించింది. దీనికి సంబంధించిన అంశాలను మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వివరించారు. ప్రాణహిత ప్రాజెక్టును మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు.

**మూడేళ్లకే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది.** ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలున్నట్లు గుర్తించి విచారణకు ఆదేశించాం. అవినీతి, ఆశ్రిత పక్షపాతం వల్ల లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టు కూలిపోయిందని, అధికారంలోకి



2లో

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ



**ఆదాయం కాదు, ఆరోగ్యమే ముఖ్యం: ఏపీ కొత్త బార్ పాలసీపై సీఎం చంద్రబాబు**
**ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యానికే ప్రాధాన్యం**
**పేదల కుటుంబాలు నష్టపోకుండా చూడాలన్న సీఎం**
**గీత కార్మికులకు బార్లలో 10 శాతం రిజర్వేషన్**
**లాటరీ పద్ధతి ద్వారా బార్ లైసెన్సుల కేటాయింపు**
**సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా నాటుసారా నిర్మూలన లక్ష్యం**

2లో

## మా యూనిఫాం హీరో...

### సిరాజ్ పై తెలంగాణ పోలీస్ డిపార్ట్ మెంట్ ప్రశంసలు



**టీమిండియా బౌలర్ మహ్మద్ సిరాజ్‌పై హైదరాబాద్ పోలీసుల ప్రశంసలు**
**ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ లో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు అభినందనలు**
**సిరాజ్ తెలంగాణకు గర్వకారణం అంటూ పోలీస్ శాఖ కితాబు**
**ఆయన క్రీడల్లోనే కాదు, యూనిఫాంలోనూ హీరో అని ప్రశంస**
**సిరాజ్ తెలంగాణ పోలీస్ శాఖలో డీఎస్పీగా పనిచేస్తున్న విషయం తెలిసిందే**

2లో

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ ముద్దుబిడ్డ మహ్మద్ సిరాజ్‌పై తెలంగాణ పోలీస్ శాఖ ప్రశంసల జల్లు కురిపించింది. ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ ను భారత్ సమం చేయడడంలో సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, సిరాజ్ అదుతే ప్రదర్శనను అభినందిస్తూ పోలీస్ శాఖ ప్రత్యేకంగా స్పందించింది. సిరాజ్ కేవలం క్రీడాకారుడే కాకుండా, పోలీస్ శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) హోదాలో ఉన్న అధికారి కావడం విశేషం.ఇంగ్లండ్‌తో జరిగిన చివరి టెస్టు మ్యాచ్‌లో సిరాజ్ తన అసాధారణ బౌలింగ్‌తో జట్టు విజయంలో

## కుండపోత వర్షం.. హైదరాబాద్ ఆగమాగం

2లో



# రైతు కంట కన్నీరు

పూర్తిగా వర్షాధారంపైనే మెట్టపంటలు సాగవుతాయి. చెరువులు, కుంట లు, బావులు, బోర్లపై ఆధారపడి రైతులు వరిసాగు చేస్తున్నారు. చెరువులు, కుంటలు నిండకపోవడంతో బావులు,బోర్లలో నీరు లభించక కొం దరు ఇంతవరకు నార్లు పోయలేదు. అక్కడక్కడ పోసిన నార్లు ముదిరిపోతున్నాయి. చాలా గ్రా మాల్లో బావులు ఎండిపోయి గడ్డి మొలిచింది. కాలం పరిస్థితి చూస్తే రైతు కంట కన్నీరొస్తుంది.

**బలమైన కార్తెలు వెళ్లిపోయాయి** వాన కాలం పంటలు విత్తనాలు విత్తడానికి నార్లు పోయడానికి బలమైన కార్తెలు రోహిణి, మ ృగశిర, ఆరుద్ర, పుష్యమి, పునర్వసు కార్తెలు. అవివెళ్లి పోయాయి. ఆదివారం (ఈ నెల 3) నుంచి అశ్లేష కార్తె ప్రారంభమవుతుంది. ఇప్పటివరకు జిల్లాలో ఒక్క భారీ వర్షమైనా కురవలేదు.

**ఎదగకుండానే పూతకొచ్చిన పత్తి చేలు** కత్తెర నుంచి ఇప్పటి వరకు అడపాదడపా కురిసిన ముసురులాంటి వర్షాలకు రైతులు పత్తి విత్తనాలు విత్తగా కొన్ని మొలకెత్తాయి, మరికొన్ని మొలకెత్తలేదు. ఒక్కో రైతు మూడుసార్లు పత్తి గింజలు పెట్టారు. పత్తిచేలకు కూడా అద ను ప్రకారం వర్షాలు కురవకపోవడంతో పత్తి చేలు ఎత్తుగా పెరగలేదు. రెండున్నర నెలల కా లంలో కనీసం మూడు, మూడున్నర అడుగులు చెట్టు (పత్తి మొక్క) పెరిగాల్సి ఉండగా ఇప్పటి కీ చాలాచోట్ల అడుగు ఎత్తులోనే పత్తి చేను ఉం ది. పంగ తోల లేదు. అప్పుడే పూత పూసి గూడ వస్తోంది. చెట్టు పెరిగి పంగ తోలితేనే పంగ పంగకు (కొమ్మలకు) పూత కాత వస్తేనే దిగుబడి ఎక్కువగా వస్తుంది. చెట్టు ఎదగకుండా పూతకు వస్తే కనీసం పెట్టుబడులు కూడా చేతికి రావని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఎండిపోయి గడ్డి మొలిచిన బావులు** జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా. ఇప్పటివరకు 50 వేల ఎకరాలు కూడా నాటు వేయలేదు. భారీ వర్షాలు కురవక చెరువులు, కుంటల్లో, బిక్కేరులో నీరు లేక, బావులు, బోర్లలో భూగరజేలాలు అడగంటిపోయాయి. పలు గ్రామాల్లో బావులు ఎండిపోయి గడ్డి మొలిచింది. చాలామంది రైతులు ఇంతవరకు వానాకాలం నాట్లకోసం నారు పోయలేదు. అక్కడక్కడ పోసిన కొద్దిపాటి నార్లు ముదిరిపోతున్నాయి. అడపాదడపా కురిసిన వర్షాలకు (ముసుర్లకు) దున్ని నాటు వేసిన వరినాట్లు ఇటీవల ఎండలు మండిపోతుండటంతో నీరు అందక ఎండిపోతున్నాయి. సన్నవరి సాగుకు రోహిణి కార్తెలో, కాదంటే ఆరుద్ర కార్తెల్లో నార్లు పోస్తారు. ఇప్పుడు అశ్లేష కార్తె రావడంతో సన్న వరిసాగుకు చరమగీతం పాడినట్టేనంటున్నారు. దొడ్డు రకాల పంటలకు నార్లు పోసే కార్తెలు కూడా వెళ్లిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా నాలుగైదు భారీ వర్షాలు కురిస్తేనే ఇటు పత్తి, కంది పంటలకు మేలు జరగడంతోపాటు చెరువులు, కుంటల్లోకి నీరొచ్చి, తద్వారా బావులు, బోర్లలో భూగరజేలాలు పెరిగి వానాకాలం వరి సాగు ముందుకు సాగుతుందంటున్నారు.

**వాడుతున్న పత్తి, కంది చేలు** జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో పత్తి, సుమారు 2వేల ఎకరాల్లో కంది సాగు చేశారు. మెట్ట పంటలకు అవసరమైన వర్షాలు కూడా కురవడంలేదు. జూలై నెల వెళ్లిపోయినా అప్పుడప్పుడు ముసుర్లు తప్ప భారీ వర్షం కురవలేదు. దీంతో మెట్టపంటలకు తగినంత నీ రు అందక ఎత్తు పెరగడంలేదు. రైతులు గుంటుకలు తోలి, ఎరువులు వేశారు. గుంటుకలు తోలిన తర్వాత వర్షం కురువకపోవడంతో పదను ఆరిపోయి, ఇటీవలి ఎండలకు పత్తి, కంది చేలు వాడిపోతున్నాయి.

**వెలవెలబోతున్న చెరువులు, కుంటలు** జిల్లాలో 1,011 చెరువులు, కుంటలు ఉండగా, వీటి పరిధిలో 51,325 ఎకరాల ఆయకట్టు ఉంది. జిల్లాలో ఇప్పటివరకు కొన్ని చెరువుల్లోకి మాత్రమే కొద్దిగా నీరు వచ్చింది. భీమలింగం కాల్వ ద్వారా నీరు వచ్చే సౌకర్యం ఉన్న మోత్కూరు మండలం పాలడుగు, దత్తప్పగూడెం చెరువుల్లోకి, బ ృందావన్ కాల్వ ద్వారా నీరు వచ్చే సౌకర్యం ఉన్న మోత్కూరు, కొండగడప, పాటిమట్ల తదితర చెరువుల్లోకి ఇంతవరకు చుక్క నీరు రాలేదు. గుండాల మండలంలో చెరువులు, కుంటలు నింపేందుకు దేవాదుల కాల్వ ఉన్నా అందులోనూ నీరు వదలడంలేదు. గత ఏడాది కూడా చెరువులు, కుంటలు నిండలేదు. దీంతో కరువొస్తుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఎకరం నాటు వేస్తే పూర్తిగా ఎండింది : (ఎల్దండె కిషన్‌రెడ్డి, రైతు, మోత్కూరు)** బోరుబావి కింద వచ్చిపోయే వర్షాలకు ఎకరం వరినాటు వేశాను. వర్షాల్లేక భూగర్భ జలాలు తగ్గి కొద్దికొద్దిగా వెనక్కు వచ్చి ఎకరం వరి నాటు పూర్తిగా ఎండింది. 20 ఆపితే నీరు ఊరబెట్టి మోటరు పెడితే ఒక్క నిముషం పోసి ఆగిపోతుంది. మిగతా నాటుకోసం పోసిన నారు ముదిరిపోతున్నది.

**నీరు లేక నారు పోయలేదు : బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి, సేంద్రియ రైతు, మోత్కూరు** నాకు రెండు బోరుబావులు ఉన్నాయి. గతేడాది నాలుగు ఎకరాలకు నీరందింది. ఈసారి బోర్లు పోయడంలేదు. పశువులు తాగడానికి కూడా నీరు దొరకడంలేదు. దీంతో ఇప్పటివరకు నారు పోయలేదు. నారు పోయడానికి బలమైన కార్తెలు వెళ్లిపోతున్నాయి. ఏం చేయాలో తోచడం లేదు. పత్తి సాగు చేస్తే వర్షాల్లేక అదికూడా ఎదగలేదు. పూతకు వచ్చింది. చేను ఎదగకుండా పూతకు వచ్చిందంటే పెట్టుబడి కూడా చేతికి రాదు. ఎండా కాలంలో వర్షాలు కురుస్తూ వాన కాలంలో ఎండలు మండిపోతున్నాయి. మారిన కాలం రైతు కంట కన్నీరుపెట్టిస్తున్నది.

**బీడు భూములకు బునాదిగాని కాల్వతో పునరుజ్జీవం** వలిగొండ: మండలంలోని పలు గ్రామాల ప్రజలు బునాదిగాని కాల్వ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. నెర్రలుబారిన బీడు భూములకు బునాదిగాని కాల్వ నీటితో పునర్జీవం కలగనుంది. గత 20 సంవత్సరాల నుంచి ఈ ప్రాంత రైతులు తమ కళ్లలో వొత్తులు వేసుకొని చూస్తున్నారు. మూసీ నదికి ఎగువ ప్రాంతంలో ఉన్న పహిల్వాన్‌పురం, రెడ్లరేపాక, దాసిరెడ్డిగూడెం, కంచనపల్లి, పులిగిల్ల, ఎం.తుర్కపల్లి పరిధిలోని రైతులకు అధిక ప్రయోజనం కలుగునుంది. సాధారణంగా వేసవి కాలంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉంటుంది. ఈ సీజన్‌లో సాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వ్యవసాయం కూడా కష్టంగా మారుతుంది. ఈ గ్రామల రైతులు బోర్ల కింద వ్యవసాయం చేస్తారు. ఎండల కారణంగా భూగరజేలాలు అడుగంటి బోర్లలో నీటి మట్టం తగ్గుతుంది. కనుక వ్యవసాయాన్ని పడవపేడుతారు. ఈసమస్యను గుర్తించిన ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు బునాదిగాని కాల్వనిర్మాణం చేపట్టాలని ఉద్యమాలు చేశారు. ప్రజా పోరాటాలను గుర్తించిన ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో బునాదిగాని కాల్వ నిర్మాణం కోసం బీజం పడింది.

**కాల్వ సాగనుంది ఇలా...** బీబీనగర్ మండలం మక్తాఅనంతరం నుంచి కాల్వ ప్రారంభమై భువనగిరి- వలిగొండ మోటకొండూరు, ఆత్మకూరు.ఎం, మోత్కూర్, అడ్డగూడూరు, మండలాల మీదుగా సుమారుగా 98.6 కిలోమీటర్ల పొడవునా బునాదిగాని కాల్వ సాగనుంది. సుమారుగా 48 గ్రామాల గుండా ప్రయాణించనుంది. 50 చెరువులను ఈ కాల్వ నీటితో నిండనుంది. దీని ఆయకట్టు కింద సుమారుగా 2,575 ఎకరాల భూములకు నీరు పారుతుంది. పరోక్షంగా మరో 20 వేల ఎకరాలకు మేలు జరగనుందని ఒక అంచనా.

**వలిగొండ మండల రైతులకు లబ్ధి ..**

ఈ కాల్వ భువనగిరి మండల పరిధి దాటాక వలిగొండ మండలం పహిల్వాన్‌పురం, గ్రామ సరిహద్దులో ప్రవేశించి కంచెన్నపల్లి, పులిగిల్ల, ఎం.తుర్కపల్లి గ్రామాల మీదుగా సుమారుగా 8 కిలోమీటర్ల పొడవునా ఈ కాల్వ సాగుతుంది. బీడు భూములకు ఈకాల్వ వల్ల సస్యశ్యామలమై వ్యవసాయంతో రైతులకు లబ్ధి చేకూరుతుంది. సుమారుగా 27 ఎకరాల భూములు కాల్వ నిర్మాణంలో రైతులు తమ భూములను కోల్పోతున్నారు.

**రైతుల ఆవేదన**

సుదీరికాలం నుంచి బునాదిగాని కాల్వ నిర్మాణం సాగడం పట్ల రైతులకు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈకాల్వ ద్వారా నీరు రావడం లేదని ఇప్పటికే రెండు పర్యాయాలుగా బునాదిగాని కాల్వకు భూములు కోల్పోయామని నీరు రాని కాల్వకు భూములు ఎందుకు ఇవ్వాలని అధికారులను రైతులు ప్రశ్నిస్తున్నారు.

వ్యవసాయం చేయలేక పోతున్నామని కాల్వపై కల్వర్టు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒళ్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం నాడు సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై సమీక్ష చేపట్టారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే ప్రతిపాదన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల ఇక్కడి వాళ్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

# కుండపోత వర్షం.. హైదరాబాద్ ఆగమాగం

**చెరువులను తలపించిన రహదారులు**

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**కొట్టుకుపోయిన ద్విచక్ర వాహనాలు**

**పలు ప్రాంతాల్లో స్తంభించిన ట్రాఫిక్**

**రేపూ ఎల్లుండి పలు జిల్లాలకు అలర్ట్**

**శ్రీశైలానికి లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం వరకూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ విభాగం తెలిపింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పరిధిలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ.. కొన్ని ప్రాంతాల్లో రాత్రి 8 గంటల వరకూ వర్షం దంచి కొట్టింది. దీంతో వరద నీటితో రహదారులన్నీ చెరువులను తలపించాయి. పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయంలో కురిసిన వర్షంతో వాహనాలన్నీ వరద నీటిలో చిక్కుకుని ప్రజలు ఇళ్లకు చేరడానికి నానా ఇబ్బందులు పడ్డారు. ఐటీ కారిడార్ పరిధిలోని సంస్థల ఉద్యోగులు రాత్రి ఏడు గంటల వరకూ ఆఫీసుల్లోనే ఉండిపోయారు. ఖాజాగూడలోని ల్యాంకో హిల్స్ సమీపాన తాటిచెట్టుపై పిడుగు పడటంతో చుట్టు పక్కల ప్రజలు భయంతో పరుగులు తీశారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుత్బుల్లాపూర్ మండలం మహదేవ్‌పూర్ జీహెచ్‌ఎంసీ డివిజన్ ఆఫీసు పరిధిలో అత్యధికంగా 15.1.సెం.మీ, బంజారాహిల్స్‌లో 12.4 సెం.మీ వర్షం కురిసింది. ఇక హైదరాబాద్ మెట్రో రైళ్లు, స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి.

**రంగంలోకి హైడ్రా కమిషనర్ రంగనాథ్** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి, ఐటీ కారిడార్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో ఆ సంస్థ బ ృందాలు ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ నియంత్రించారు. పలుచోట్ల వాహనాలు నీటిలో మునిగిపోయాయి. వరద వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్ సిబ్బంది, అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంపై నెటిజన్లు తీవ్ర నిరసన తెలిపారు. ఇక జిల్లాల్లో మొక్కలు వాడిపోయే పరిస్థితిలో కురిసిన వర్షంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కూకట్‌పల్లిలో 102.0 మి.మీ, రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లో 79.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవేపై కల్వర్టు నిర్మించక 30 ఎకరాల్లో వరిపొలాలు నీటమునిగాయి. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా కట్టంగూరులో 60.8 మి.మీ వర్షపాతం రికార్డయింది. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం ప్రొద్దుటూరు గ్రామ సమీపాన మూసీలో కొట్టుకుపోతున్న నలుగురు పశువుల కాపర్లను పోలీసులు, రెస్క్యూ టీం రక్షించారు.

**పలు జిల్లాలకు యెల్లో అలర్ట్** నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో 2 రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం తెలిపింది. మంగళవారం 13 జిల్లాలు, బుధవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో ఆయా జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్ రెడ్డి** హైదరాబాద్ సహా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో జిల్లాల కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు చెప్పారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ లోతట్టు ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయమై సోమవారం సచివాలయంలో అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడిన సీఎం రేవంత్.. జీహెచ్‌ఎంసీతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వరద ఉధ ృతి ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. వచ్చే 2,3 రోజుల్లో వర్షాలు కురుస్తాయన్న సమాచారం నేపథ్యంలో కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఎటువంటి సాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. కలెక్టర్లతో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించడంతోపాటు విపత్తు సహాయ బ ృందాలు అందుబాటులో ఉండటంతోపాటు తక్షణ సాయమందించాలని ఆయన చెప్పారు.

**శ్రీశైలానికి 1.01 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

ఎగువన తగ్గిన వర్షాలతో క ృష్ణా? బేసిన్ పరిధిలోని ప్రాజెక్టులకు వరద తగ్గడంతో ఆయా ప్రాజెక్టుల గేట్లను మూసేశారు. శ్రీశైలానికి 1.01 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో సాగుతోంది. దిగువన నాగార్జున సాగర్ నీటి మట్టం 586.50 (302.912 టీఎంసీల) అడుగులకు చేరుకుంది. ఎగువ నుంచి 66.407 క్యూసెక్కుల నీరు వస్తుండగా, రెండు కాల్వలతోపాటు ఎస్ఎల్‌బీసీ, వరద కాల్వ, జల విద్యుత్ కేంద్రంతో కలిపి మొత్తం దిగువకు 44,132 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఎగువన ఆల్మట్టి ప్రాజెక్టుకు 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, విద్యుత్ ఉత్పత్తికి 15 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణ పేట రిజర్వాయర్‌కు 15 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 2500 క్యూసెక్కులు, జూరాలకు 49 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 37,200 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. సుంకేశులకు 25 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 12,726 క్యూసెక్కుల ఔట్ ఫ్లో నమోదవుతోంది.

## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కరా?టక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన క ృష?, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'క ృష?' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కరా?టక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కరా?టక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## కాళేశ్వరం రిపోర్టు'పై కేబినెట్ లో చర్చ: సీఎం రేవంత్ ప్రెస్ మీట్

విచారణ చేస్తామని ఎన్నికలకు ముందు చెప్పాం.చెప్పిన ప్రకారం జస్టిస్ పీసీ ఘోష్ ను చైర్ పర్సన్ గా విచారణ కమిటీని నియమించాం.కేసీఆర్ ను, హరీష్ రావును, ఈటెల రాజేందర్ ను కమిటీ విచారించింది.మొత్తం 665 పేజీల నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిటీ ప్రభుత్వానికి నివేదించింది.ఈ నివేదికను మంత్రివర్గంలో చర్చించి, ఆమోదించాం.ఊరు మార్చి, పేరు మార్చి, అవినీతికి, అక్రమాలకు పాల్పడి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని విచారణ కమిటీ నివేదించింది.నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలతో చర్చిస్తాం.అసెంబ్లీలో, శాసనమండలిలో సభ్యులు తమ అభిప్రాయాలను స్వేఛగా చెప్పవచ్చు.త్వరలోనే ఉభయ సభలను ఏర్పాటు చేసి, నివేదికను ప్రవేశపెడతాం.అందరి అభిప్రాయాలను స్వీకరించి తదుపరి చర్యలకు ప్రభుత్వం ముందుకు వెడుతుంది.ఇది రాజకీయ పార్టీదో, రాష్ట్ర ప్రభుత్వ నివేదికో కాదు.న్యాయవ్యవస్థలో అత్యంత అనుభవంకలిగిన న్యాయమూర్తి ఇచ్చిన నివేదిక.ఈ నివేదికను తప్పుపట్టినవారిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నా.ఊహాజనిత అంశాలకు తావు లేకుండా ఉండడానికే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నివేదికను వివరించాం.రాజకీయ, వ్యక్తిగత కక్షలతో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోదు.అసెంబ్లీలో చర్చల అనంతర సారాంశాన్ని బట్టి నివేదికపై చర్యలు ఉంటాయి.కమిషన్ నివేదిక ఇచ్చాక కవిత ఎవరిని ప్రశ్నిస్తారు? ఆమె ప్రశ్నించాలనుకుంటే జస్టిస్ ఘోష్ కలకత్తాలో ఉంటారు. ఆమె అక్కడికి వెళ్లి ప్రశ్నించవచ్చు. నివేదికలోని సారాంశాన్ని, సిఫారసులను తప్పకుండా ఈ ప్రభుత్వం పాటిస్తుంది. ఇందుకోసం సరైన పద్ధతిని అవలంభిస్తాం. అని సీఎం తెలిపారు.

# మా యూనిఫాం హీరో...

## సిరాజ్ పై తెలంగాణ పోలీస్ డిపార్ట్ మెంట్ ప్రశంసలు

ముఖ్య భూమిక పోషించాడు. ఈ విజయం తర్వాత సిరాజ్‌ను అభినందిస్తూ హైదరాబాద్ పోలీసులు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. ''డీఎస్పీ మహ్మద్ సిరాజ్‌కు అభినందనలు. ఇంగ్లండ్‌పై భారత్ చారిత్రక టెస్టు గెలుపులో మీ ప్రదర్శన అమోఘం" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, సిరాజ్‌ను 'తెలంగాణ గర్వకారణం' (ప్రైడ్ ఆఫ్ తెలంగాణ) అని అభివరి?ంచారు. "క్రీడల్లోనే కాదు, యూనిఫాంలోనూ హీరో" (హీరో ఇన్ యూనిఫామ్ అండ్ స్పోర్ట్) అంటూ కితాబు ఇచ్చారు. తమ శాఖకు చెందిన అధికారి అంతర్జాతీయ స్థాయిలో రాణించడంపై తెలంగాణ పోలీస్ శాఖలో హర్షం వ్యక్తమవుతోంది.

# పొరపాటున ఉద్యోగం ఇచ్చాం

జిల్లా విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం.. ఒకరికి శాపమైంది. డీఎస్సీ 2024లో హిందీ పండిట్ విభాగంలో 35 పోస్టులను భర్తీ చేశారు. బీసీ-డీ కేటగిరీలో ఒక పోస్టుకు 58.30 మార్కుల(53 ర్యాంకు)తో ఒక మహిళ, 52 మార్కులు (72వ ర్యాంకు)తో ఒక పురుషుడిని 1:3 కింద ఎంపిక చేశారు. 58.30 మార్కులు సాధించిన మహిళను స్థానికత (లోకల్ కేటగిరీ) రంగారెడ్డి జిల్లా లో ఉందని పక్కకు పెట్టి, తర్వాత 52 మార్కులొచ్చిన హైదరాబాద్ జిల్లా జియాగూడ వాసి (పురుషుడు)కి ఉద్యోగం ఇచ్చారు. దీంతో ఆయన 2024 అక్టోబర్ 10న ఆసిఫనగర్ మండలం గోషాకట్ స్కూల్‌లో 9 నెలలుగా ఉద్యోగం చేస్తున్నారు. కాగా, గత జూలై 29న ఆ హిందీ పండిట్‌కు ఫోన్ చేసిన హైదరాబాద్ డీఈఓ కార్యాల య అధికారులు ఎక్కువ మార్కులు సాధించిన మహి ళ హైదరాబాద్ లోకల్ కిందకే వస్తున్నట్లు తమకు ఆధారాలు చూపారని చెప్పారు. హైకోర్టు తీర్పు మేరకు విధుల నుంచి తొలగిస్తున్నామని, ఆఫీసకొచ్చి ఆర్డర్ కాపీపై సంతకం చేసి తీసుకెళ్లాలని చెప్పారు. దీంతో ఆయన అప్పటి నుంచి షాక్‌లో ఉన్నారు. డీఈఓ కార్యాలయం నుంచి ఆర్డర్ కాపీ తీసుకోకుండా ఇంటివద్దే ఉంటున్నారు. అధికారుల తప్పిదంతో తనను బలిచేసి, అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించి కుటుంబాన్ని రోడ్డుపాలు చేయొద్దని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



# అన్నదాతలను ఆదుకోండి



**-పంటసాగుకు సరిపడా ఎరువులను అందించండి**

**-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి**

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 04 .పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో పంటసాగుకు సరిపడా ఎరువులను అందించి అన్నదాతలను ఆదుకోవాలని రాజకీయాలపైన, ప్రత్యర్థి నేతలపైన ద ృష్టిపెట్టడం సరికాదని, రైతులపైన ద ృష్టిసారించాలని, వారి కష్టాలను, సమస్యలను తీర్చాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఎరువుల పంపిణీలో జరుగుతున్న అవకతవకలపై, తద్వారా రైతన్నలు పడుతున్న ఇబ్బందులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగి రెడ్డి, గోస్పాడు మండలం సొసైటీ మాజీ చైర్మన్ రామసుబ్బా రెడ్డి, ఎం క ృష్ణా?పురం సర్పంచ్ కోటి రెడ్డి, శీలం శివనాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పి పి నాగి రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాలపై నిర్లక్ష్యం వహిస్తున్నాడని, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సిద్ధం అయిన రైతన్నలకు సంవ ృద్ధిగా సాగునీరు అందించలేకపోతున్నారని, అలాగే ఎరువులను సరిపడా పంపిణీ చేయలేక రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే కష్టాలు తీరుస్తాడని గంపెడాశతో ఉన్న రైతులను కష్టాల్లోకి నెట్టాడని గతంలో రైతులపై బుల్లెట్ల వర్షం కురిపించాడని అన్నారు. అన్నదాత సుఖీభవ అంటూ మాటలవరకే పరిమితం అయ్యాడని, అధికారంలోకి వచ్చి సంవత్సరం మూడు నెలలు కావస్తున్నా రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు, నష్టాలు, క్షామం తాండవిస్తోందని విమర్శించారు. సకాలంలో వర్షాలు కురిసినా ఎరువుల లభ్యత ఉన్నాకూడా రైతులకు యూరియా పంపిణీ అరకొరగా అందిస్తు రైతన్నలను కన్నీరు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు, నంద్యాల మండలాలలో రైతులకు అందిచాల్సిన యూరియా ఎరువుల పంపిణీలో టీడీపీ నాయకులు జోక్యంతో రైతులకు అందాల్సిన ఎరువులు టీడీపీ నాయకుల డోడౌన్లకు తరలిపోతున్నాయని, అధికారులు చేయాల్సిన పనులను కూటమి నేతలు చేస్తూ తను పార్టీకి చెందిన వారికి మాత్రమే ఎరువులు అందేలా చూస్తున్నారని ఆరోపించారు. గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ దూదేకుల వెంకటరమణ టీడీపీకి చెందిన రైతులకు మాత్రమే ఎరువులను పంపిణీ చేశాడని, ఎరువుల పంపిణీ విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం ఏమిటని ప్రశ్నించారు. జూలేపల్లి గ్రామంలో పెద్ద సుబ్బా రెడ్డి, రెడ్డి రవి అనే టీడీపీ నాయకులు ఎరువుల పంపిణీ విషయంలో జోక్యం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లెల గ్రామంలో రైతులకు అందించాల్సిన ఎరువులను లారీ నుండి అక్కడికక్కడే చంద్రశేఖర్రెడ్డి అనే టీడీపీ నేత తరలించడం జరిగిందని, అలాగే నెహ్రూనగర్ లో వెలుగొండా రెడ్డి, రమణా రెడ్డి అనే టీడీపీ నేతలు ఎరువుల పంపిణీలో జోక్యం చేసుకున్నారని చాబోలు గ్రామంలో రెండు లారీల ఎరువుల లోడ్ వస్తే టీడీపీకి చెందిన ఇద్దరు నేతలు జోజి రెడ్డి, జయ చంద్రా రెడ్డిలు చెరో



లారీ లోడ్ ను అక్కడి నుండి తరలించారని ఇది అంతా ఎరువుల పంపిణీలో కూటమి నేతల నిర్వాహకం అని తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి కుర్చీలో కూడా టీడీపీ నాయకులు కూర్చోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నాయని, క ృత్రిమ ఎరువుల కొరతను స ృష్టిస్తున్నారని అన్నారు. రైతులకు భరోసా ఉండదు.. ఉండబోదని సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాఖ్యలు చేయడంలో నిజం దాగి ఉందని, నేడు నిజంగానే రైతులకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వార 20వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా రెండవ సంవత్సరం అన్నదాత సుఖీభవ పథకం ద్వార కేవలం 5వేల రూపాయలు రైతన్నలకు అందించి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. షరతులు లేకుండా పథకాలు ఇస్తామని ఇచ్చిన హామీలు ఎక్కడికి పోయాయని ఎద్దేవా చేశారు. నేడు రైతులు యూరియా కొరతతో, సబ్సీడీ లేక, పంట దిగుబడులకు ధరల స్థిరీకరణ లేక అన్నదాతలు అనేక ఇబ్బందులు వడుతున్నారని, రైతుల సమస్యలను, కష్టాలను సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి తీర్చాలని, రైతన్నలకు మంచి చేసేందుకు దేవుడు సీఎం చంద్రబాబు నాయుడికి నుంచి మనస్సు ప్రసాదించాలని వేడుకున్నారు.


# దొరికిన మ ృతదేహం

## ఫలించిన పోలీసుల ప్రయత్నం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 4:** నాలుగు రోజుల పోలీసుల భగీరథ ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. బండి ఆత్మకూరు కు చెందిన ముర్తుజావలి హుస్సేన్ మ ృతదేహాన్ని సోమవారం ఉదయం ఉయ్యాలవాడ మండలం ఇంజెడు ప్రాంతంలో పోలీసులు గుర్తించారు. ఈనెల 1వ తేదీన బండి ఆత్మకూరు చెందిన ముర్తుజావలి హుస్సేన్ (22) స్థానిక దర్గా వద్ద ఆటో కడుక్కునేందుకు వెళ్లాడు. కాలికి ఉన్న చెప్పు జారి పోవడంతో చెప్పు కోసం వెళ్లి కుందూ నదిలో పడి వెళ్లి గల్లంతయ్యాడు. మరుసటి రోజు పోలీసులు మ ృతుని బంధువులు కుందునది వెంట గాలించిన ఫలితం లేకుండా పోయింది. తిరిగి మరుసటి రోజు కాకునూరు గ్రామం వద్ద శవం కనిపించడంతో పట్టుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గజ ఈతగాళ్లతో డ్రోన్ కెమెరాలతో, భీమవరం, నందమూరి నగర్ ప్రాంతాలలో కూడా శవం కొరకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేశారు. ఆదివారం నాడు ఉయ్యాలవాడ ప్రాంతంలో శవం కొట్టుకుపోతూ కనిపించినప్పటికీ కుందునది ఉధ ృతంగా ప్రవహిస్తున్న కారణంగా శవాన్ని పట్టుకునేందుకు ఎవరూ సాహసించలేకపోయారు. ఆదివారం రాత్రి వరకు పోలీసులు వాగు వెంట కోయిలకుంట్ల ఉయ్యాలవాడ గూడూరు తదితర ప్రాంతాలలో కూడా తిరిగి ప్రయత్నాలు చేశారు. సోమవారం ఉదయం కర్నూలు నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ బ ృందాలను రప్పించారు. పోలీసులు ఎస్ డి ఆర్ ఎఫ్ బ ృందాలు నదిలో సంచరించిన మేరకు ఉయ్యాలవాడ,ఇంజెడు, గ్రామాల మధ్య ఉన్న వాగు ప్రాంతంలో నది మధ్యలో ఉన్న జమ్మి గడ్డలో బోర్లా పడిపోయి ఉబ్బి ఉన్న శవాన్ని గుర్తించారు. ఎస్ఐ జగన్మోహన్, హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, కానిస్టేబుళ్లయిన మనోహర్ మహబూబ్ వలి, చెంచయ్యలు శవాన్ని గుర్తించేందుకు నాలుగు రోజులపాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ విషయంలో శ్రమించిన ఎస్సై, పోలీసుల చర్యల పట్ల ప్రజలు ప్రశంసిస్తున్నారు. దొరికిన మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గోవా గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**పల్లె వెలుగు నంద్యాల.** గోవా గవర్నర్ పూసపాటి అశోక గజపతిరాజును సోమవారం ఢిల్లీ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిశారు. టీడీపీ సీనియర్ నేతగా, కేంద్ర మాజీ మంత్రిగా, రాష్ట్ర మాజీ మంత్రిగా పనిచేసి సుధీర్ఘ అనుభవం ఉన్న అశోక్ గజ పతిరాజును రాష్ట్రపతి గోవా గవర్నర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని, గోవా నూతన గవర్నర్ గా బాధ్యత చేపట్టిన పి. అశోక గజపతిరాజును కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**కొత్త అక్రిడిటేషన్ ల ప్రక్రియను కొనసాగించాలి..**

**వర్కింగ్ వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లాస్థలాలు మంజూరు చేయాలి..**


**మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి..**

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 04 . పల్లె వెలుగు** ):జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నంద్యాల జిల్లా కన్వీనర్ జి. మద్దయ్య యాదవ్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మౌలాలి, నంద్యాల డివిజన్ అధ్యక్షులు మాదాల



శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష? చరణ్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని, అక్రిడేషన్లు తక్షణమే ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిసులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఇక్బాల్ హుస్సేన్, సుబ్బరాయుడు ,నరసింహారెడ్డి, బేతంచర్ల సుబ్బరాయుడు, రాకేష్, కిషోర్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుదే కీలకపాత్ర




**పాణ్యం,ఆగస్టు 4, పల్లె వెలుగు:** భవిష్యత్తులో ఇంజనీర్లకు క ృత్రిమ మేధస్సు కీలకపాత్ర వహిస్తుందని హైదరాబాదు బిర్లా సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ డేటా సైంటిస్ట్ శేషగిరిరావు పేర్కొన్నారు.ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఐదు రోజుల వర్క్ షాప్ ను సీ ఎస్ ఈ విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు. భవిష్యత్తులో ఇంజనీర్లకు క ృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషించబోతోందన్నారు. దీన్ని ప్రాముఖ్యతతో నేర్చుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, హెచ్ ఓ డి డాక్టర్ కె. సుబ్బారెడ్డి ,డీన్ డాక్టర్ జి. సునీల్,విజయ కుమార్, వర్క్షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. అయ్యవారయ్య,డైరెక్టర్ డాక్టర్ డి.వి.అశోక్ కుమార్,డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ బి.రామిరెడ్డి,హెచ్.ఓ.డి డాక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజలు ఇచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం చేయొద్దని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు క ృషి చేయాలని నగరపాలక అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..** 1. 20వ వార్డు వాసవి నగర్, సవత్ నగర్ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు కె.మహేశ్వరయ్య, టి.సురేష్ చౌదరి విన్నవించారు. 2. మద్దూర్ నగర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న పార్కును అభివ ృద్ధి చేయాలని స్థానిక కార్పొరేటర్ జె.రమణమ్మ వినతిపత్రం అందజేశారు. 3. కల్లూరు శివప్ప నగర్, నాగిరెడ్డి నగర్ ప్రాంతాల్లో గత 4 నెలలుగా తాగునీటి సమస్య ఉందని స్థానికులు దౌలత్ బాష, శివరాములు, హుస్సేన్ బాష, తదితరులు విన్నవించారు. 4. బెంగుళూరు నివాసి శ్రీస్వామి వెంకటరమణ కాలనీ రోడ్ నెంబర్ 2 నందు సిసి డ్రైనేజీ కాలువపై మరుగుదొడ్డి, బెడ్ నిర్మిస్తున్నాడని, వాటి కింద తమ పైప్లైన్లు ఉన్నాయని, సదరు నిర్మాణం తొలగించాలని స్థానికులు వెంకటేష్, గోపాల్ రెడ్డి, రమేష్ కోరారు.





## విచ్చలవిడిగా ఫ్రీ స్కూల్స్ నడుపుతున్న యాజమాన్యాలు

**చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్**

**కడప ఇంచార్జ్ ఆగస్టు 04 పల్లె వెలుగు** స్థానిక కడప నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట రాయలసీమ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, కడప జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని ప్రీ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడబడితే అక్కడ స్కూల్ ఏర్పాటు చేసుకొని నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులు నిర్వహిస్తూ బుక్స్ ఫీజు 1000 నుండి 1500 వందలు రూపాయలు రాబడుతూ స్కూల్ ఫీజు నర్సరీకి 25 వేల నుండి 30 వేల వరకు వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వ్యవహరిస్తున్నారని గత పది రోజులుగా విద్యాశాఖ అధికారులకు స్టూడెంట్ యూనియన్ గా మేము తెలియపరిచినప్పటికీ ఇంతవరకు ఫ్రీ స్కూల్స్ పై చర్యలు తీసుకొని వాటిని మూసి వేయించడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఎందుకు వారిపైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారికి మీకు మధ్య ఏముందని వారు విమర్శించారు, జిల్లా కలెక్టర్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి జిల్లా విద్యాశాఖ అధికారి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోని ఎటువంటి అనుమతులు లేకుండా ఎక్కడబడితే అక్కడ ఇళ్లల్లో షాపింగ్ కాంప్లెక్స్ లలో రేకుల షెడ్లలో విచ్చలవిడిగా ప్రీస్కూల్ నిర్వహిస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోని వారిపై క్రిమినల్ కేసులు పెట్టి వాటిని తక్షణమే సీజ్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఆర్ఎస్ఓ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు నాయక్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.




# ట్రాన్స్జెండర్లు స్వశక్తితో రాణించాలి

## ట్రాన్స్జెండర్లు సంక్షేమం కోసం రాష్ట ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుంది

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ట్రాన్స్జెండర్లు స్వశక్తితో రాణించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో 2 ట్రాన్స్జెండర్లకు గుర్తింపు కార్డు లను జిల్లా కలెక్టర్ అందచేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్జెండర్ లకు గుర్తింపు కార్డుల ద్వారా ప్రభుత్వం నుండి స్కాలర్షిప్లు, నైపుణ్య అభివ ృద్ధి మరియు శిక్షణ, ఇతర ప్రయోజనాలు మరియు సంక్షేమ చర్యలకు ఉపయోగ పడుతుందన్నారు.. ట్రాన్స్జెండర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం శాఖ అధికారిని రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం కానాల గ్రామ రైతుల రాస్తారోకో.





## మండల వ్యవసాయ అధికారి, తాలూకా ఎస్ఐ లు సిపిఎం, రైతు సంఘం నాయకులు, రైతులతో చర్చలు. వెంటనే యూరియా సరఫరాతో ఆందోళన విరమణ. యూరియా పంపిణీలో లోపాలు జరగకుండా చూసుకుంటామన్న ఎం ఏ ఓ వరప్రసాద్ .

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండలం కానాల గ్రామంలో గత 13 రోజుల క్రితం నుండి రైతు సేవ కేంద్రాల్లో మరియు సొసైటీలో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయకుండా, కేవలం కొంతమంది పలుకుబడి కలిగిన వారికి, పేర్లు నమోదు చేసుకోకపోయినా వెనువెంటనే యూరియా ఇవ్వటం, నిజమైన రైతులకు ఇవ్వకుండా అధికారులు తప్పించుకోవడం, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకోవడం వంటి చర్యలు, మరియు కంపెనీలో జరుగుతున్న వివిధ రకాల లోపాలను వెంటనే అరికట్టి రైతులందరికీ సరిపడా యూరియాను సరఫరా చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ,రైతు సంఘం ఆధ్వర్యంలో కానాల వద్ద నంద్యాల నుండి కోవెలకుంట్ల వెళ్ళు రోడ్డుపై సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి బాల వెంకట్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, స్థానిక సిపిఎం నాయకులు యూసఫ్, హుస్సేన్ వలి, సుబ్బరాయుడు ల తోపాటు కానాల రైతాలో పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే రైతుల వద్దకు రావాలి, రైతులందరికీ యూరియా పంచాలి, యూరియా పంపిణీలో జరుగుతున్న లోపాలను అరికట్టాలి, అంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సిపిఎం నాయకులు ప్రజలకు వివరించారు. కానాల గ్రామంలో యూరియాపంపిణీలో రాజకీయ నాయకుల జోక్యం వల్ల అధికారులు వారి ఇస్తాను సారంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో పది నుంచి పది రోజుల వరకు పేర్లు రాయించుకుని ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది అన్నారు. జిల్లా లో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా యంత్రాంగం ఉప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఆచరణలో గ్రామాల్లో రైతులకు అందడం లేదు. ప్రభుత్వ కేంద్రంలో దొరకకపోవడంతో ప్రైవేటు వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్న రైతులకు అదనంగా, అవసరం లేనటువంటి కాంప్లెక్స్ ఎరువులు, జింకు, ప్యాకెట్లు అంటగడుగుతూ వ్యాపారస్తులు రైతుల్ని దోచుకుంటున్నారు. మధ్య దళారుల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడడం కోసం ప్రభుత్వం వెంటనే రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన యూరియాను వెంటనే సరఫరా చేయాలి అని ప్రభుత్వాన్ని వారు కోరారు.

**వెను వెంటనే స్పందించి రైతులకు వద్దకు వచ్చిన అధికారులు.** నంద్యాల మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ మరియు వారి సిబ్బంది, నంద్యాల తాలూకా ఎస్ఐ నజీర్ రైతుల వద్దకు వచ్చేసి రైతుల ఆందోళన పై రైతులతో సిపిఎం నాయకులతో చర్చించారు. వెంటనే రైతు భరోసా కేంద్రం అధికారి సురేష్ మరియు సొసైటీ అధికారి గౌడ్ గార్లను పిలిపించి యూరియా పంపిణీలో జరుగుతున్న లోపాలను వెంటనే అరికట్టాలని మూడు లారీల యూరియాను వెంటనే సొసైటీ వద్దకు తీసుకువస్తామని, ప్రతి రైతుకు ఒక్కొక్కరికి మూడు బస్తాలు చొప్పున నేడు వెనువెంటనే పంపిణీ మొదలు పెడతామని చెప్పారు. అదనపు యూరియా కోసం వెంటనే ప్రభుత్వానికి ఇడెంట్ పెడతామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దస్తగిరి, జాకీర్ హుస్సేన్ తో పాటు రైతులు పాల్గొన్నారు. .

# కామ్రేడ్ షడ్రక్ ప్రజల మనిషి -సిపిఎం

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 04 .పల్లె వెలుగు:ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా జిల్లావ్యాప్తంగా సిపిఎం పార్టీ బలోపేతానికి కృషిచేసి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహనీయుడు షడ్రక్ ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ టి. షడ్రక్ 5వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ , పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు,మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ నాయకులు జైలాన్, గోపాల్, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు వెంకట్రావు గోపాల్ మహారాజ్ దస్తగిరి షఫీ లతోపాటు మరికొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ జిల్లా నాయకులు పుల్లా నరసింహులు మండల కార్యదర్శి బాల వెంకట్లు మాట్లాడుతూ పేపర్ మిల్లులో కార్మికుడిగా పనిచేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న పేపర్ మిల్లు యాజమాన్యంపై తిరుగుబాటు ఎగురవేసి కార్మికులందరినీ ఐక్యం చేయడంలో షడ్రక్ కృషి ఎనలేనిదని, కార్మికుల ఐక్యతను తట్టుకోలేని పేపర్ మిల్లు యాజమాన్యం పేపర్ మిల్లులో నుంచి తొలగిస్తే సిపిఎం పార్టీ హెూల్ టైమర్ గా పనిచేస్తూ జిల్లాలో కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించారని, దళితులు, వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, వివక్షకు వ్యతిరేకంగా దళితుల పక్షాన నిలబడి పోరాటం చేసిన గొప్ప నాయకుడని, సిపిఎం పార్టీ అంటే ఒక కుటుంబం.కార్యకర్తలు అందరూ నా కుటుంబ సభ్యులు అని భావించి కార్యకర్తలను అక్కున చేర్చుకుని, కార్యకర్తల సమస్యలపై సమయంతో సంబంధం లేకుండా పనిచేసే మంచి నాయకుడని అన్నారు. సిపిఎం పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్ని మండలాలలో విస్తరించి ప్రజల సమస్యలను పరిష్కారం కోసం, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసేవాడని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా ప్రజలను ఐక్యం చేయడం కోసం పాదయాత్ర నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన పోరాట యోధుడని,




పార్టీ కార్యకర్తకు ఏలాంటి అవసరం వచ్చినా, ఇబ్బందులు కలిగిన వెన్నంటి ఉండి ధైర్యం చెప్పేవాడని వాటిని పరిష్కారం చేయడం కోసం అహర్నిశలు కృషి చేసేవాడని,ప్రజల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసే అధికారులకు చెమటలు పట్టించేవాడని, కరోనా కాలంలో అనేక మందికి సేవ చేస్తూ కరోనా మహమ్మారి సోకి కోలుకోలేక మృతి చెందాడని అన్నారు.షడ్రక్ గారు కోరుకున్న సమ సమాజ నిర్మాణం కోసం ప్రజలందరికీ కూడు గూడు విద్య వైద్యం అందరికీ సమానంగా అందేలాగున ప్రతి కార్యకర్త పోరాటాలు చేసినప్పుడే షడ్రక్ నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని ఆయన ఆశయ సాధనకి ప్రతి ఒక్కరు పూనుకోవాలని అన్నారు.

# పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ....పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..ఈ రోజు ఎక్కువగా పిజిఆర్ఎస్ లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, గురుకుల పాఠశాలల సీట్లు అర్జీలు ఎక్కువగా వచ్చాయన్నారు.. ఈ అర్జీలకు సంబంధించిన శాఖల అధికారులు ప్రతి కేసు పై ప్రత్యేక దృష్టి సారించి, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. తల్లికి వందనం గ్రీవెన్స్ కు సంబంధించి ఎంపీడీవో ల పరిధిలో పెండింగ్ ఉన్న అర్జీలను జిల్లా పరిషత్ సీఈఓ, తహసీల్దార్ ల వద్ద పెండింగ్ లో ఉన్న అర్జీలను డి ఆర్ ఓ పర్యవేక్షించి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వీటిని పరిష్కరించకపోతే మళ్లీ మళ్ళీ ఇవే సమస్యలు వస్తున్నాయన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ లు ఏ విధంగా పరిష్కరిస్తున్నారని పరిశీలించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, పత్తికొండ ఆర్డీఓ లను, గ్రీవెన్స్ స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు... ఈ అంశం పై వచ్చే వారం సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను సక్రమంగా పరిష్కారం చేశారా లేదా అని ఆడిట్ చేయాల్సి ఉందన్నారు.. ఆడిట్ చేయడంలో దేవాదాయ శాఖ, జిల్లా నీటి వనరుల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, వక్ఫ్ బోర్డు శాఖల వద్ద ఆడిట్ పెండింగ్ లో ఉందని, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... అదే విధంగా లాగిన్ లో వచ్చిన అర్జీలను కొన్ని శాఖలు ఎప్పటికప్పుడు చూడడం లేదని, అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 2, సర్వే ఏడి, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పిడి, ఇరిగేషన్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, వక్ఫ్ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



**కలెక్టరేట్ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలి** కలెక్టరేట్ లో ఉన్న కార్యాలయాల పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగిందని, అయినప్పటికీ, టీ గ్లాసులు,ప్లేట్స్ కిందకు పడేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..ప్రతి నెల 3 వ శనివారం స్వఛ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, అలాంటిది కలెక్టరేట్ పరిసరాలు శుభ్రంగా లేకపోతే ఎలా అని కలెక్టర్ ప్రశ్నించారు..కలెక్టరేట్ కార్యాలయాల పరిసరాల్లో ఎటువంటి చెత్త చెదారం పడవేయకుండా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ హెచ్ఓడి లను ఆదేశించారు.... ఈ అంశం పై హెచ్ఓడి లతో సమావేశం నిర్వహించుకుని కలెక్టరేట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.... ఎక్కడైనా చెత్త కనపడితే వారి మీద పెనాల్టీ విధించడం తో పాటు డిసిప్లినరీ యాక్షన్ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు....అలాగే అక్టోబర్ 2 వ తేది నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పై పూర్తి నిషేధం ఉంటుందన్నారు... కలెక్టరేట్ కార్యాలయాల్లో ఇప్పటి నుండే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిద్ర వస్తలో విద్యుత్ శాఖ-మాల మహానాడు

పాములపాడు ఆగస్టు 04 ( పల్లె వెలుగు నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా పాములపాడు మండల కేంద్ర లోని ఒక దళిత వాడలో చాలా రోజుల నుండీ ఉండే సమస్య ఒక దళిత వాడలో విద్యుత్ స్తంభాలు లేక చాలా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.అది మాలా మహానాడు అధ్యక్షుడు అయిన నేను ఈ సమస్య చూసాను అందుకు ఎన్నో సార్లు ప్రజా వేదికలో ఎన్ని అర్జీలు ఇచ్చిన పట్టించుకోలేదు.విద్యుత్ అధికారులు స్తంభాలు వేశారు కానీ కరెంట్ తీగల ద్వారా కనెక్షన్ ఇవ్వడం మర్చిపోయారు.ఎన్ని సార్లు అడిగిన పట్టించుకోలేదు.ఈరోజు ఆత్మకూర్ ఆర్డీవో కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల వేదిక ,ప్రజా వేదిక . నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ రాజకుమారి గనియ హాజరయ్యారు. ఈ విద్యుత్ స్తంభాలు కరెంట్ కనెక్షన్ గురించి కలెక్టర్ రాజకుమారి మేడం కి వివరించి చెప్పగా ఆమె సానుకూలంగా స్పందించి నేను నీకు కరెంట్ కనెక్షన్ ఇప్పిస్తాను. అని భయపడవద్దు. ఒక దళిత వాడలో ఇలా విద్యుత్ స్తంభాలు వేసి తీగల ద్వారా కనెక్షన్ ఇవ్వకుండా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు. అని మీటింగ్ హాలులో విద్యుత్ అధికారులను ఏ ఈ కోరగా.మీటింగ్ కి ఏ ఈ హాజరు కాలేదు అని సమాధానమిచ్చారు.మీరు కోరినవిధంగా మీ గ్రామం లో కరెంట్ కనెక్షన్ ఇప్పించే బాధ్యత నాది. అని కలెక్టర్ మేడం హామీ ఇవ్వడం జరిగింది. కలెక్టర్ మేడం హాలులో ఆత్మకూరు పాములపాడు కు సంబంధించి విద్యుత్ ఏ ఈ నీ అడుగగా కలెక్టర్ మేడం కి విద్యుత్ ఏ ఈ హాజరు కాలేదు అని చెప్పారు.ఈ సమస్య కోసం రాకూడదు. అని గట్టి నమ్మకం ఇవ్వడం జరిగింది. ఇంకా విద్యుత్ అధికారులు ఈ సమస్యను పునరావృతం కాకుండా చేస్తారో లేక విద్యుత్ స్తంభాలు వేసి కనెక్షన్ ఇస్తారో.లేకపోతే చీకటి రోజుల లాగానే ఉంచుతారో వేచి చూడాలి.

## దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న నిషేధిత భూమి సమస్యను పరిష్కారం చేసిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

### జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆదోని మండలం చిన్న గోనే హాల్ చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న నిషేధిత భూమి సమస్యను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిష్కరించారు.. ఆదోని మండలం చిన్న గోనేహాల్ కు చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి కి సంతేకోడ్లూరు గ్రామ పరిధిలోని 435-%ూ% సర్వే నంబర్ లో 1.66 ఎకరాల భూమి ఉంది..ఇతడు తన అవసరాల కోసం 2015 లో తన భూమిని వేరే వారికి విక్రయించారు..భూమిని కొన్నవారు 2018 లో లోన్ కోసం బ్యాంక్ కు వెళ్లగా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలపడంతో భూమి కొన్న వారు విశ్వనాథ్ రెడ్డితో గొడవకు దిగడంతో, భూమి కొన్న వారికి విశ్వనాథ రెడ్డి డబ్బులు తిరిగి చెల్లించాడు.. 435-%ూ% సర్వే నంబర్ లో విశ్వనాథరెడ్డి భూమి 1.66 ఎకరాలతో పాటు 0.81 ఎకరాల వాగు పోరంబోకు భూమి కలిసి ఉండడంతో రెండూ కలిపి, మొత్తం 2.47 ఎకరాలను 2016 సంవత్సరంలో 22 ఏ కింద నోటిఫై చేశారు.. 2018 నుండి విశ్వనాథ రెడ్డి తన భూమిని నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు..చివరకు పిజిఆర్ఎస్ లో ఈ సమస్య జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వారి దృష్టికి రాగా, కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి, విశ్వనాథ రెడ్డి భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించి, డీ నోటిఫై చేశారు..సోమవారం విశ్వనాథ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసి కృతజ్ఞతలు చెప్తూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న తన సమస్యను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిష్కారం చేశారని, వారిని తన ఇంటికి భోజనానికి రావాలని ఆహ్వానించడం విశేషం.

## గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గోవా రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతి రాజును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు...పార్లమెంట్ వర్షకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, పార్లమెంటుకు వచ్చిన గజపతిరాజును కలిసి మాట్లాడారు...ఈ సందర్భంగా ఇటీవల గోవా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు...

## పాఠశాల విద్యాశాఖ తెచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

### విద్యార్థి యువజన సంఘాలా ఆధ్వర్యంలో డిమాండ్



ప్రొద్దుటూరు ఆగస్టు 4 పల్లె వెలుగు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నందు పేరెంట్స్ కమిటీకి తప్ప మిగిలిన వారికి ప్రవేశం లేదు అని చెప్పేసి రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు గారు ఈనెల ఒకటో తేదీన ఒక ఆర్డర్ కాపీని పాస్ చేయడం జరిగింది . దీనిని వ్యతిరేకిస్తూ ప్రొద్దుటూరులోని విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆఫీస్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య( పి ఎస్ వైఫ్ ) రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య( టిఆర్ఎస్) రాష్ట్ర కార్యదర్శి జయరాజులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్ గారికి విద్యా శాఖ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారికి తెలిసో తెలియకుండా నో రాష్ట్ర డైరెక్టర్ గారు ఒక జీవో లాంటి ఆర్డర్ కాపీని వెలుగులోకి తేవడం జరిగింది . దీనినే విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో మేం వ్యతిరేకిస్తా ఉన్నాం ప్రభుత్వ పాఠశాలలలో ఎన్నో ఒడిదుడుకుల మధ్య విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉన్నారు వారి ఎదుగుదలతో పాటు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించండి అని చెప్పేసి విద్యార్థి సంఘాలుగా యువజన సంఘాలుగా ప్రజా సంఘాలుగా విలేకరులుగా ఎలక్ట్రానిక్ మీడియా గా ఉద్యమాలతో పాటు ప్రతి వార్తలను బయటికి వెలికి తెచ్చే విధంగా సమాజం బాగుకోసం కృషి చేస్తున్న విధానాలను తొక్కిపెట్టేందుకు చీకటి జీవోలను తేవడం ఎంతవరకు సబబు అని ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని ఈ ఆర్డర్ కాపీని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని చాలామంది ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యను బోధించకుండా వారి సొంత పనులను చేసుకోవడం కొంతమంది తప్ప తాగి క్లాసులు బోధించడం అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం విద్యార్థినీలను లైంగిక వేధింపులు గురిచేసిన సంఘటనలు విద్యార్థుల చేత అనేక విధమైన పనులు చేపించడం మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించకుండా తమ ఇష్టం వచ్చినట్లు పాఠశాల ప్రాంతంలో చేయడం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సమస్యలు జరుగుతా ఉంటే వీటిని బయటకి తీసే ప్రయత్నం విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ప్రజాసంఘాలు విలేకరులు తమ తమ వంతు పాత్రలు పోషిస్తూ ఈ సమస్యలను బయటకు తీస్తే వాటిని పరిష్కరించకుండా విద్యాశాఖ అధికారులు తొక్కి పెట్టడం జరిగింది ఈ తొక్కి పెట్టే భాగంలోనే ఇలాంటి జీవోలను తేవడం ఎంతవరకు న్యాయం అని చెప్పేసి మేము ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతా ఉన్నాము ఈ విధంగా చేయడం వలన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు పూర్తిస్థాయిలో వస్తాదని అలాగే గత ప్రభుత్వం చేసిన మాదిరి ఈ ప్రభుత్వం చేస్తుందని ప్రజలలో చెడ్డ భావన వస్తుందని తక్షణమే ఈ ఆర్డర్ను రద్దు పరచాలని చెప్పేసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గారిని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ గారిని కోరడం జరుగుతోంది ఇటువంటి జీవోను తెచ్చినందుకు డైరెక్టర్ గారిని వెంటనే విధులలో నుండి తొలగించాలని ప్రభుత్వాన్ని కొరతా ఉన్నాం దీనివల్ల కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు కూడా మేము చేసింది ఎవరు అడగవలసిన అవసరం లేదు మేము చేసేదే మా పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు ఫాలో అవ్వాలని మేము పెట్టే ఫీజులను కట్టాలని మేము చెప్పిన చదివే చదవాలని సంస్కృతికి నిదర్శనంగా మారే అవకాశం ఉంది తక్షణమే ఈ జీవో లాంటి ఆర్డర్ కాపీని ప్రభుత్వం సస్పెన్షన్ చేయాలని మరో ఒక్కసారి ఇలాంటి ఉత్తరువులను పునరావృతం కాకకుండా చూడాలని చెప్పేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలి




మహానంది, పల్లె వెలుగు బదిలీలు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై రామ పక్కిరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మహానంది మండలంలోని నంది పల్లె ,సీతారామపురం, గోపవరం, గాజులపల్లి, మహానంది, శ్రీ నగరం, అల్లినగరం, గ్రామాల్లోని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరి చేత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. పదోన్నతులు,బదిలీలు అయినా ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు లేని కారణంగా చాలామంది ఉపాధ్యాయులకు జూన్ ,జూలై మాసాలకు సంబంధించి రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదని సత్వరమే చెల్లించాలన్నారు.2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, పెండింగ్ డీఏలు చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు సత్వరమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం పి.ఆర్టి.యు ప్రధాన కార్యదర్శులు దస్తగిరి, నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ మౌలి రెడ్డి ,విశ్వనాథ్, ఆనందప్ప సికిందర్, పాల్గొన్నారు.

# మహిళల సర్వతోముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం



**ఆగస్టు15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో .. ..మహిళల సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ఉందని కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకుంటున్న మహిళలతో పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ తెలియజేశారు. కర్నూలు కెవిఆర్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు ఏప్రిల్ 15న ప్రారంభించబడిన కుట్టు మిషన్ల శిక్షణ మరికొద్ది రోజులలో 100 రోజులు పూర్తి చేసుకోనున్న సందరర్భంగా మహిళలు మంత్రిని ఆహ్వానించారు. వారు ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళా అభివ ృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగానే తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకొని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా, అలాగే ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబడుతుందని తెలియజేశారు.నాకు తెలిసిన కుటుంబం కర్నూలు లో కుట్టు మిషన్ల ద్వారా నెలకు 5 లక్షల రూపాయలు సంపాదించారని తెలిపారు. ముఖ్యంగా ఆడవారి దుస్తులు కుట్టడానికి ఎక్కువ ఖరీదు ఉంటుందని మా ఇంటి మహిళలు తెలుపుతూ ఉంటారని తెలియజేశారు. మీరు కూడా ధ్రుడ సంకల్పంతో కష్టపడితే మీ భర్త, మీ పిల్లలకంటే ఎక్కువ సంపాదించే అవకాశం ఉందని, మహిళలు ఈశిక్షణ ను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మీకు బొమ్మలు తయారు చేసే నైపుణ్యాన్ని కూడా అందించే చర్యలు చేపడుతామని తెలిపారు. మీకు ఇచ్చే శిక్షణతో మీకు ఇతర కంపెనీలతో అనుసంధానం చేయించి మీ నైపుణ్యానికి తగ్గ ఫలితం వచ్చేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఇంత మంచి సౌకర్యం, శిక్షణ కల్పించిన నా సొంత టీం కు మరియు బీసీ కార్పొరేషన్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మంత్రి తెలియజేశారు.ఈ సందరర్భంగా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బేసిక్ టైలరింగ్ శిక్షణ పథకం కు బిసి, ఈబీసీ మహిళలను ఎంచుకోవడం జరిగిందని కర్నూలు జిల్లాలో 3440 మంది మహిళల కి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ కు 75% రోజులు హాజరైన మహిళలకు టైలర్ మోడల్ కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వబడుతుందని, అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ కోర్సులో ప్రవేశం కల్పించే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందరర్భగా వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అన్ని విధాల మంచి జరిగే చర్యలు తీసుకుంటున్నారని భవిష్యత్తులో స్కూలు పిల్లల యూనిఫారంలు కుట్టే ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చే విధంగా క ృషి చేస్తామని తెలియజేశారు.కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సతీష్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రభావతి ఇన్స్ట్రక్టర్ రజని ఈ కార్యక్రమం గురించి ప్రసంగించారు. అనంతరం మహిళలు మంత్రికి సన్మానం చేసి మంత్రిచే కేక్ కట్ చేయించారు.ఈ సమావేశానికి బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సతీష్ రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, ప్రభావతి, రజని మహిళలు పాల్గొన్నారు.



# ప్రమాదకర స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 4 ఆస్పరి మండలం పలుకురు బండ గ్రామంలో స్మార్ట్ మీటర్ల పై ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి.బాలక ృష? మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు నిలువు దోపిడీ ఆపాలి ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్నిసార్లు కరెంటు చార్జీలు పెంచి 32 కోట్లు భారం వేసిందని ఇక బాదుడు ఉండదని చెప్పి టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల్లో ప్రణాళికలో హామీ ఇచ్చారు ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని లోకేష్ కూటమినేతలు పిలుపునిచ్చారు కూటమి ప్రభుత్వం మాట తప్పింది నమ్మకద్రోహం చేసింది సంవత్సర కాలంలో కరెంట్ బిల్లు పెరిగిపోయాయి జనం గగ్గోలు పెడుతున్న ఛార్జీలు పెంచలేదంటూ మోసగిస్తున్నారు. కాబట్టి తక్షణమే స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి.లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు అదేవిధంగా రేపు 5వ తేదీ సిపిఎం సిపిఐ వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలోజరిగే స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని ఆస్పరి మండల కేంద్రంలో కరెంటు ఏ ఈ ఆఫీస్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.గ్రామ కార్యదర్శి ఏసోబు. సభ్యులు సుందరరాజు,నాగరాజు, హనుమంతు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇళ్ల పట్టాలు అందించాలి..

## రాష్ట మంత్రి టీజీ భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో ఆయన రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరర్భగా నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు ఇళ్ల స్థలాల విషయంపై చర్చించారు. అమీర్ హైదర్ ఖాన్ నగర్, కాల్మార్ఫ్స్ నగర్, బుధవారం పేట, జగన్నాథ గట్టుపై టిడ్కో ఇళ్లతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇళ్ల పట్టాలు లేనిచో వారికి పట్టాలు ఇచ్చే విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కర్నూల్లో ఇళ్ల పట్టాల సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ క్వార్టర్స్ గురించి ఆరా తీశారు ఖాళీగా ఉన్న వాటిని ఇతరులు ఆక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూల్ రూరల్ ఎమ్మార్వో రమేష్ బాబు, అర్బన్ ఎమ్మార్వో రవికుమార్, కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# జమ్మలమడుగు యూనియన్ బ్యాంకు లో ఆధార్, యూజర్ చార్జీల మోత....!!



**ఆధార్ ఆపరేటర్ పేరు షైక్ హాజీ బాషా**

**ఈ బ్యాంకు కి ఇతర జిల్లాల నుండి రికామెండేషన్**

**రెకమండేషన్ చేసిన వాళ్ళకి ముందు ప్రిపరేషన్**

**ఒక్కో సవరణకు ఒక్కోరేటు..?**

**పోస్ట్ ఆఫీస్లల్లో సాధారణ చార్జీలు..!**

**యూనియన్ బ్యాంకులలో డబుల్ చార్జీలు**

**నెట్ సెంటర్లలో 400 అదనపు వసూళ్లు**

జమ్మలమడుగు ఆగస్టు 4 పల్లె వెలుగు యూజర్ చార్జీల పేరుతో ఆధార్ సెంటర్ నిర్వాహకులు కొందరు సామాన్యులను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒక్కొక్క సవరణకు ఒక్కోరేటు వసూలు చేస్తూ ప్రజలను జలగల్లా పీడిస్తున్నారు. అన్నింటికీ ఆధారే ప్రామాణికం కావడంతో ఆధార్ కార్డులలో చేర్పులు, మార్పుల కోసం సామాన్యులు తిప్పలు పడుతున్నారు. చదువు లేని వారు ఇబ్బందులు పడుతున్నారంటే ఏమైనా అనుకోవచ్చు. చదువుకున్న వాళ్లు కూడా ఆధార్ సెంటర్ వైపు పరిగెడుతూ అప్ డేట్లు చేయమని ప్రాధేయ పడుతున్నారు. ఆధార్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు నిర్వహిస్తున్న వారు అందిన కాడికి దోచుకుంటున్నారు. జమ్మలమడుగు యూనియన్ బ్యాంక్ ఆపరేటర్ షేక్ హాజీ భాష సామాన్యులను పీల్చి పిప్పి చేస్తున్నారు.ఒక్కొక్క సవరణకు ఒక్కో రేటు వసూలు చేస్తూ ప్రజలను జలగల్లా పీడిస్తున్నాడు. అన్నింటికీ ఆధారే ప్రామాణికం కావడంతో ఆధార్ కార్డులలో చేర్పులు, మార్పుల కోసం సామాన్యులు తిప్పలు పడుతున్నారు. చదువు లేని వారు ఇబ్బందులు పడుతున్నారంటే ఏమైనా అనుకోవ చ్చు. చదువుకున్న వాళ్ళు కూడా ఆధార్ సెంటర్ ల వైపు పరిగెడుతూ అప్ డేట్లు చేయ మని ప్రాధేయ పడుతున్నారు. ఆధార్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు నిర్వహిస్తున్న వారు అందిన కాడికి దోచుకుంటున్నారు. పోస్ట్ ఆఫీస్ లల్లో ఆధార్ కరెక్షన్లు పని దినాలలో చేస్తున్నారు. కానీ రోజుకి లిమిట్ గా టోకెన్లు ఇస్తున్నారు. టోకెన్లు మూడు రోజులకు ఒకసారి రద్దీని బట్టి ఇస్తున్నారు. కార్డులలో చేర్పుల మార్పుల కొరకు అత్యవసరం ఉన్న ప్రజలు ఇంటర్నెట్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. ప్రజల అవసరాన్ని గుర్తించి ఇంటర్నెట్ సెంటర్ల నిర్వాహకులు కొందరు ముక్కు పిండి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆధార్ అసలు దేనికి ప్రామాణి కం కాదని చెప్పింది. ప్రభుత్వ వ్యవస్థలు మాత్రం అన్నింటికీ ఆధారే ప్రామాణికమని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఎప్పుడో 14 ఏళ్ల క్రితం ఆధార్కార్డుల వ్యవ స్థను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఆ తర్వాత ఇటీవలే సవరణలు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. సవరణలకు ప్రభుత్వం ఉచితంగా గడువునిచ్చింది.ఆ గడువు ముగియడంతో ఆధార్ అప్ డేట్కు ప్రభుత్వం కూడా సాధారణ ఫీజులు ప్రజల నుంచి వసూలు చేస్తున్నది. ప్రతి అప్డేట్ కు కేంద్ర ప్రభుత్వం 50 రూపాయలు ప్రజల నుంచి యూజర్ చార్జీలు వసూలు చేస్తోంది. దీన్ని అవకాశంగా చేసుకొని ఇంటర్నెట్ సెంటర్లు, బ్యాంకులలో అనుబంధంగా ఏర్పాటుచేసిన ఆధార్ సెంటర్లు సామాన్యుల నుండి ముక్కు పిండి అదనపు యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నాయి.

**బ్యాంకులలో 100 అదనం** బ్యాంకులలో అనుబంధంగా ఉన్న ఆధార్ సెంటర్లలో సెల్ ఫోన్ నెంబర్ అప్డేట్ కు,ఫోటో అప్డేటు, ఐరిస్ కు, చేతివేళ్ల ముద్రలకు, కొత్త ఆధార్ నమోదు ప్రక్రియను చేస్తున్నారు. పదిహేడేండ్ల లోపు పిల్లలకు ఉచితంగా సేవలు అందిస్తున్నారు. 17 వయసు దాటిన తర్వాత బ్యాంకులలో యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నారు. పోస్ట్ ఆఫీస్ లో ప్రతి కరెక్షన్ కు, లేక కొత్త కార్డుకొరకు 50 రూపాయలు వసూలు చేస్తున్నారు పోస్ట్ ఆఫీస్లలో వసూలు చేస్తున్న దార్జీలకంటే 100 అదనపు యూజర్ చార్జీలు బ్యాంకులలో వసూలు చేస్తున్నారు. బ్యాంకులలో ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్న వ్యక్తులు కొందరు నెట్ సెంటర్ల తో సంబంధాలు పెట్టుకొని బయట పని చేయిస్తామని అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. జమ్మలమడుగు యూనియన్ బ్యాంకు లో ఆధార్ సెంటర్ నిర్వహిస్తున్న షైక్ హాజీ బాషా ఆధార్ నిర్వాహకుడు బాషా అనే వ్యక్తి చేంజ్ ఆఫ్ అడ్రస్ కు అడిగారు . చేంజ్ అఫ్ అడ్రస్ కొన్ని బ్యాంకులలో చేయడం లేదు. యూనియన్ బ్యాంక్ లో కూడా చేయడం లేదు.అంటు ప్రొద్దుతూర్, లేక ఇతర ప్రాంతాలకు పోమంటున్నారు. యూజర్ చార్జీల పేరుతో కొన్ని నెట్ సెంటర్లు అదనపు రుసుములు వసూలు చేస్తున్నాయి. 50 రూపాయల సాధారణ చార్జికి నెట్ సెంటర్లలో వంద రూపాయలు నుంచి 400 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు. అదేమంటే గజిటెడ్ ఆఫీసర్స్ సర్టిఫికెట్ మేమే చేయిస్తాము ఆయన సంతకానికి 250 రూపాయలు, మాకు సర్వీస్ ఛార్జి 200 రూపాయలు అవుతాయని మొత్తం ఒక్కో సవరణకు 450 వసూలు చేస్తున్నారు అడిగినంత అదనపు చార్జీలు ఇచ్చినప్పటికీ సమయానికి పనులు చేయడం లేదని పేరు చెప్పడానికి ఇష్టపడని కొందరు విలేకర్లు ఎదుట వాపోయారు. సర్వర్ లేదని ప్రజలను నెట్ సెంటర్ల నిర్వాహకులు తిప్పుకుంటున్నారు. ఇంటర్నెట్ సెంటర్ల పై ప్రభుత్వం నిర్వహణ లేకపోవడం వల్లే అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. బ్యాంకులలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ల పని తీరు కూడా అధ్వానంగా ఉంది. అవి ఎప్పుడు పని చేస్తాయో ఎప్పుడు అగిపోతాయో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతిరోజు సర్వర్ డౌనే..!

**అధిక వసూలకు కేరఫ్ నెట్ సెంటర్స్** ఆధార్ కరెక్షన్ పేరుతో బోర్డులు పెట్టుకొని వ్యాపారం నిర్వహిస్తున్న నెట్ సెంటర్లు ఫీజులు మాత్రం ముందుగానే వసూలు చేసి సర్వర్ డౌన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్వహణ కింద సాగే సర్వర్లు పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలామంది పనులు వదులుకొని ఆధార్ ఎవరణలకోసం కాళ్లు అరిగేలా సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. విద్యార్థులు అయితే స్కూల్లు, కాలేజీలు ఎగరగొట్టి ఆధార సెంటర్ల వైపు పరుగులు పెడుతున్నారు. తల్లికి వందనము .పెన్షన్ మంజూరుకు, రేషన్ కార్డు కొరకు, ఇతర ఇతర అనేక రకాల అవసరాలకు ఆధారే ఆధారం. అద్దె ఇళ్లలో ఉంటున్న వారు చిరునామాల మార్పు కోసం అగసాట్లు పడుతున్నారు. ప్రతిపనికి ఆఫీసర్ సంతకాలు దొరక్క సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది ఫేక్ సర్టిఫికెట్లు పెడుతుండడంతో ప్రతి చేర్పు మార్పుకు గెజిటెడ్ ఆఫీసర్ సంతకం కావాలని, ఆయన హోదా, సెల్ నెంబర్. పనిచేస్తున్న ప్రదేశము కావాలని ప్రభుత్వం చెబుతోంది. ఇవన్నీ సామాన్యుడు చేసుకోలేక నెట్ సెంటర్ లను ఆశ్రయిస్తున్నారు. నెట్ సెంటర్ల నిర్వాహకులు కొందరు అన్ని పనులు తామే చేసి పెడతామని అందిన కాడికి దోచుకుంటున్నారు. మీరు ఎంత పెద్ద తోపు అయినప్పటికీ కరెక్షన్లు దగ్గరికి వచ్చేసరికి నిర్వాహకుల దగ్గర చేతులు కట్టు కొని నిలబడాల్సిందే. రద్దీని ద ృష్టిలో పెట్టుకొని ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పోస్ట్ ఆఫీస్ లల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్న ఇంటర్నెట్ సెంటర్లో, బ్యాంకులలో కేంద్ర ప్రభుత్వ రుసుముల చార్జీలు బోర్డులు ప్రదర్శించాలని ప్రజలు కోరుకుంటున్నారు.




# విద్యార్థుల హక్కులను హరించేటువంటి జీవోను తక్షణమే రద్దు చేయాలి

## రాష్టవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక.




ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 4 పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం తక్షణమే ప్రభుత్వ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డి.ఎస్.ఎఫ్ డిమాండ్ ఆలూరు నియోజక వర్గంలో అంబేద్కర్ సర్కిల్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరికలి విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఈ సందరర్భగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ఇప్పటికైనా ఇచ్చినటువంటి ప్రభుత్వ ఉత్తర్వులను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులంతా సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగే పరిస్థితి ఉంటుందని మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ నాయకులు హరి విక్రమ్ కిరణ్ రవితేజ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అవినీతిపై ప్రశ్నిస్తే కేసులా

**ఆదోని ప్రశాంతత ఎక్కడ..గ్రామాల్లో వెళ్తే చిచ్చులు ఏంటో తెలుస్తాయి**

**మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు నూర్ అహ్మద్**

ఆదోని ప్రతినిధి,ఆగస్టు 4, పల్లె వెలుగు : ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చేస్తున్న అవినీతి, అక్రమాలపై బాధ్యత గల పౌరుడు గా ప్రశ్నిస్తే తనపై అక్రమ కేసు పెట్టి బెదిరించాలని చూస్తే, భయపడే వ్యక్తిని కాదని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎప్పుడూ ఏమో చేశారని అనుమానంతో ఎమ్మెల్యే కావాలనే తనపై కక్ష కట్టి కేసు నమోదు చేయించారని,తనపై నమోదైన కేసును తాను న్యాయస్థానంలోనే చూసుకుంటానని ఆయన తెలిపారు. తాను రాజకీయంగా కాకుండా ఒక సామాన్యుడిగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పని చేస్తున్నానన్నారు. ఆదోని ఎమ్మెల్యే పాలనలో గ్రామాలలో రాజకీయ గొడవలు, కొట్లాటలు తప్ప అభివ ృద్ధి ఎక్కడ కనిపించడం లేదని ఆయన పేర్కొన్నారు. అధికారులు కూడా అధికారం ఉందని ఎమ్మెల్యే మాట విని తమలాంటి అమాయకుల పైన కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తే, అలాంటి వారిపై కూడా తాము న్యాయపోరాటానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇలా అక్రమ కేసులకు స్వస్తి పలికే అభివ ృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యేకు సూచించారు.




# 8 నుంచి 14వరకు 354వ సప్త ఆరాధన మహోత్సవాలు

**-గర్భగుడి స్థంబాలకు స్వర్ణ కవచాల అలంకరణ**

**-దక్షిణ ప్రాకారంలో శిలామంటపానికి స్వర్ణతాపడం అలంకరణ**

**-సమావేశంలో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ప్రసంగం**

మంత్రాలయం, న్యూస్ : ఆంధ్ర, కర్నాటక సరిహద్దు ప్రాంతమైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో జరుగు శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ సప్త ఆరాధన ఉత్సవాలు తిలకించేందుకు వివిధ రాష్ట్రాల భక్తులు, ప్రజలు తండోపతండాలుగా తరిలి రావాలని శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు పిలుపునిచ్చారు.సోమవారం శ్రీ మఠంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ నెల 8 నుంచి 14 వరకు శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్త ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలు ప్రారంభోత్సవంలో భాగంగా ఆగస్టు 8 న ద్వజారోహన, ధాన్య , అశ్వ, గజ, లక్ష్మీ పూజలు నిర్వహిస్తారు.యోగీంద్ర కళామంటపలో జ్యోతి ప్రజ్వలన చేసి సంస్క ృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తారు. యోగీంద్ర కళామంటపలో ప్రముఖుల ప్రసంగం, సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 9వ తేదీ నూతనంగా నిర్మించిన పుష్కరిణిలో రాఘవ రాయలకు తెప్పోత్సవం జరుగుతుంది. స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం, కంచి,శ్రీ రంగం నుంచి శ్రీ రంగనాథ్ స్వామి ఆలయాల నుంచి పట్టువస్త్రముల సమర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు. 10 వ తేది పూర్వారాధన సందరర్భగా శ్రీ రాఘవేంద్ర స్వామి అవతారమైన శ్రీ ప్రహ్లాద రాయలకు రజత సింహ వాహన మహోత్సవం ఉంటుందన్నారు. ప్రముఖుల ప్రవచనాలు ఉంటాయన్నారు. 11న మధ్యారాధన వేడుకలు పురస్కరించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బ ృందావనాన్నికి విశేష క్షీరాభి శేకం, గజవాహనోత్సవం, రజత, సువర? రథోత్సవంపై శ్రీ ప్రహ్లాద రాయలను మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించటం జరుగుతుందన్నారు. 12న ఉత్తరారాధన సందరర్భగా మహారథోత్సవంపై శ్రీ ప్రహ్లాద రాయలను పురవీదుల మీదుగా అశేష భక్త జనం మధ్య కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గగన వీధుల్లో నుంచి హెలికాప్టర్ తో పూల వర్షం కురిపించడం జరుగుతుందన్నారు. 13న అశ్వ వాహన మహోత్సవం సుజ్ఞానేంద్ర తీర్థల ఆరాధన మహోత్సవం జరుగుతుందన్నారు.

# సూపర్ సిక్స్ అంటూ కూటమి మోసం..!





**మోసానికి బ్రాండ్ అంబాసిడర్స్ గా చంద్రబాబు నాయుడు అండ్ కో...**

**- ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ అంటూ హామీ, అధికారంలోకి వచ్చాక ఆ సిక్స్ కు ఎగనాగం పెట్టిన కూటమి ప్రభుత్వం ...**

**- వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలు - గడప గడపకు వెల్లడి.**

పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 04 :- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి యువనేత శ్రీ వై ప్రదీప్ రెడ్డి అదేశాల మేరకు పెద్దకడబురు మండల పరిధిలోని తారపురం రంగాపురం, చిన్నకడబురు గ్రామాలలో మండల వైసీపీ నేతల ఆధ్వర్యంలో సోమవారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంను నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో భాగంగా మండల వైసీపీ నేతలు గడప గడప కు తిరిగి ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ అంటూ మ్యానిఫెస్టోను ప్రజలకు చూపించి, మాయ మాటలతో అదికారంలోకి వచ్చి, ప్రజలను అతి దారుణంగా మోసం చేసి పథకాలను ఎగనామం పెట్టడం జరిగిందని అన్నారు. సోమవారం ఉదయం తారాపురం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ( బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ ) అనే కరపత్రంతో ప్రతి గడప గడపకు వెళ్ళి కూటమి ప్రభుత్వం చెప్పిన హామీల పిడిఎఫ్ కలిగిన క్యూర్ కార్డును స్కాన్ చేసి, మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను ప్రజలకు గుర్తుచేశారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఎమిలేదని, ప్రజలకు తెలియజేస్తూ, కూటమి చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసంను వివరించారు... ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, పెద్దకడబురు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి , బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్రరెడ్డి, జడ్పీటీసీ జాము రాజేశ్వరి, జాము ముకయ్య, యువజన విభాగం తాలుకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రెడ్డి, దొడ్డిమేకల గజేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, శివరామి రెడ్డి , రాష్ట్ర యువజన సభ్యులు రఘురామ్, పూజారి ఈరన్న, వాలంటీర్ విభాగం తాలుకా అధ్యక్షులు జాము వీరేష్, బ్రహ్మయ్య ఆచారి , మరియు వైసీపీ నాయకులు వాల్మీకి శాంతి మూర్తి , మొట్రూ దస్తగిరి , మొట్రూ ఈరన్న, తలారి బాబు, ముని, ముక్కరన్న , ఆర్లప్ప, ప్రసాద్, విద్యార్థి విభాగం తాలుకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్, మరియు వివిధ అనుబంధ విబాగాల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు , ఎంపీటీసీ లు , వివిధ గ్రామాల వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరలు పాల్గొన్నారు...



## కొత్తూరు దేవస్థానముకు 1,50,000 విరాళం



పాణ్యం, ఆగస్టు 4, పల్లె వెలుగు: పాణ్యం మండల పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయమునకు భక్తులు 1,50,000 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో రామక ృష? సోమవారం నాడు తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణముకు చెందిన నాగ ప్రసాద్ కుటుంబ సభ్యులు కార్తీక మాసం నందు వారి కుటుంబ సభ్యుల పేరున అన్నదానం నిర్వహించడం కోసం ఒక లక్షా రూపాయలు, అలాగే కర్నూలు జిల్లా ఆదోని పట్టణము కు చెందిన వెంకటేష్ కుమారుడు అవినాష్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివ ృద్ధి కోసం 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు అని ఈవో తెలిపారు.ఈ సందరరేగా దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి,సురేష్ స్వామి,సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 4 ఈరోజు ఆదోని మండలంలోని జాలమంచి గ్రామం నుండి వైసిపి నాయకులు కార్యకర్తలు 30 కుటుంబాలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొంక మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరిన గ్రామ వైసిపి నాయకులు వైసిపి పార్టీ నుండి దండు వెంకటేష్, బి హనుమంతు, హరీష్ గంగన్న, దండు తిక్కన్న, లాజర్, హరిజన హుసేని, బొంపల్లి వెంకటేశు, హరిజన ఈరన్న, మధురె ఈరమ్మ,హరిజన నరసయ్య, సీతప్ప,ఈడిగ ఉసేని, ఈడిగ రంగనాథ్ ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి నాయకులు గోవిందప్ప బంగారయ్య శరణప్ప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యా కొత్తపల్లె జెడ్పీ హెచ్ స్కూల్లో చోరీకియత్నం



**-వివరాలు చేప్పేందుకు సుముఖత చూపని అధికారులు**

**వెంటిలేటర్ను పగులగోట్టిన దుండగులు**

**హెచ్ఎం గది తలుపులకు లోపల తాళం వేసి వెళ్లిపోయిన దుండగులు**

దొర్నిపాడు ఆగస్టు4 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూకొత్తపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో చోరియత్నం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడి గదికి వెనుగ భాగాన ఉన్న వెంటిలేటర్ పగుల గొట్టి దుండగులు లోపలికి ప్రవేశించారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తుంది. ఎవరైనా ఆకతాయి లు చేశారా.. లేక దొంగలే చేసి ఉంటారా అనేది తెలియాల్సి ఉంది. దొంగలే అయితే గదికి లోపల తాళం వేయడం ఏంటీ?ప్రధానోపాధ్యాయుడి గదిలోకి ప్రవేశించిన దుండగులు రికార్డులు, మరి కొన్ని వస్తువులను చెల్లాచెదురుగా పడేశారు. మరో విచిత్ర విషయం ఏమంటే లోపల ప్రధాన వాకిలికి గొళ్లెంపెట్టి తాళం వేసి వెళ్లి పోయారు. రోజులాగే ఉదయం హెచ్ఎం దస్తగిరి పాఠశాలకు వచ్చి తన గది తాళాలు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించాడు. తలుపులు రాకపోవడంతో లోపల గొళ్లెం ఎవరూ పెట్టారని చూడగా వెంటిలేటర్ ద్వారా ఎవరోదుండగులు ప్రవేశించారని తెలుసుకోని గ్రామస్తుల సహకారంతో పోలీసులకు హెచ్ఎం సమాచారం ఇచ్చాడు. దీంతో వెంటనే ఘటనా స్థలాన్ని పోలీసులు, అనంతరం క్లూస్ టీం కూడా వచ్చి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. చోరి జరగలేదని, ఏమి వస్తువులు పోలేదని హెచ్ఎం గుర్తించారు. పూర్తి వివరాలు చెప్పేందుకు అధికారులు నిరాకరించారు.



**చట్టపరమైన చర్యలు తీసుకోవాలి?** ఏమైనా విలువైన వస్తువులు పాఠశాలకు సంబంధించిన రికార్డులు ఉంటే తీసుక పోయేవారు కదా అని మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు. రాత్రివేళల్లో కూడా పాఠశాల ఆవరణలో మందు సేవించడం జరుగుతుందన్నారు. పోలీసులు నిఘాపెట్టాలని కోరారు. గతంలో పెద్దమ్మ ఆలయం తలుపు పగుగల గొట్టినా ఏమీ పోలేదని వదిలేశారు. ప్రస్తుతం స్కూల్లో ఇలా జరిగినా పోలీసులు సంబంధిత అధికారులు పట్టించుకుంటారాలేదా అనేది తెలియాల్సి ఉంది. పెద్దమ్మ తల్లి గుడి తలుపులు పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తిని గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పట్టుకొని వీడియోలు తీసి సంబంధితపోలీస్ శాఖ వారికి పంపి, ఆలయ కమిటీ సభ్యులు కంప్లైంట్ రాసి ఫిర్యాదు చేసిన కూడా ఇంతవరకు తలుపులు పగలగొట్టినవ్యక్తిని విచారణ చేయలేదు ,ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి సంఘటనలుజరుగుతున్నాయని ఆయన అన్నారు, తలుపులు పగలగొట్టిన వ్యక్తిని విచారణ చేస్తే అసలు విషయం బయటపడుతుందని ఆయన అన్నారు

## రైతన్నల కంటకన్నీరు చూడవద్దని, ఎరువులను అందించి అన్నదాత లను ఆదుకోవాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన వైఎస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జెడ్పీ ఛైర్మన్



పల్లె వెలుగు నంద్యాల. రైతన్నలకు పంటల సాగుకు సరిపడా ఎరువులను అందించాలని, అన్నదాతల కంటకన్నీరు చూడరాదని, రైతులకు పార్టీలకు అతీతంగా చూడాలని, ప్రతి ఒక్కరైతుకు యూరియాను అందజేయాలని కోరుతూ సోమవారం నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, గోస్పాడు మాజీ సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు జాయింట్ కలెక్టర్ కు వినతి అందజేశారు. సందరరేగా వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమెల్సీ మాటాడుతూ రైతులకు ఎరువులను పంట సాగుకు సరిపడేంత అందించాలని, గ్రామాల్లో రైతులను విభజించి పార్టీలను ఆపాదించి కేవలం టీడీపీకి చెందిన రైతులుగా భావించిన వారికి మాత్రమే ఎరువులను అందజేస్తూ మిగతా రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఎరువుల పంపిణీ కూడా పార్టీ కార్యక్రమంగా చేస్తూ సంబంధించని వారిచే ఎరువులను పంపిణీ చేస్తున్నారని, వాటికి తగిన సాక్షాధారాలతో జాయింట్ కలెక్టర్ కు తెలియజేసి రైతన్నలకు ఎరువులు అందించి ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఆర్ బీకేల ద్వార సకాలంలో సంవ ృద్ధిగా ఎరువులను అందించామని నేడు సరిపడేంత ఎరువుల నిల్వలు ఉన్నాయని చెబుతున్న అధికారులు రైతులకు ఎందుకు అందించడం లేదో చెప్పాలన్నారు. ఎరువుల కొరతను స ృష్టిస్తున్నారని, రైతులకు ఎరువులు అందకపోతే పంట నష్టం సంభవిస్తుందని రైతన్నలను కష్టాల్లో నెట్టే పరిస్థితి లేకుండా తక్షణమే అధికారులు స్పందించి ప్రతి రైతును ఆదుకోవాలని కోరారు. రైతులను రైతుల మాదిరే చూడాలని వారికి పార్టీలను ఆపాదించవద్దని తెలిపారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 97 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం. ఫిర్యాదులు పునరావ ృతం కాకుండా చూడండి. మజిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 04-08-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 97 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.



**ఫిర్యాదులలో కొన్ని.** 1). ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలో ప్రభుత్వం వారు నాకు మంజూరు చేసిన భూమిలో గత 20 సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్నాను కానీ ఇప్పుడు ఇదే గ్రామానికి చెందిన దావీదు అను అతను ఈ పొలం నాది అని దౌర్జన్యంగా నా పొలం దున్ని నష్టపరిచినాడని నాకు న్యాయం న్యాయం చేయండని కోటకందుకూరు గ్రామానికి చెందిన విజయక ృష?డు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు 2).నంద్యాల టౌన్ నందమూరి నగర్ కు చెందిన బి. రాముడు అనే వ్యక్తి నా కూతురికి ఉద్యోగం ఇప్పిస్తానని 2,33,000/- రూపాయలు తీసుకొని 1,40,000/-రెండు సంవత్సరాల తర్వాత తిరిగి ఇచ్చాడు.మిగిలిన డబ్బులు ఇవ్వమని అడగగా ఇవ్వకుండా నన్ను బెదిరిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని తిమ్మాపురం గ్రామానికి చెందిన గోపాల్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).వార్త ఆఫీస్ దగ్గర కర్నూల్ టౌన్ నందు నివాసం ఉంటున్న వి. లక్ష్మీదేవి అను వ్యక్తి దగ్గర రెండు లక్షలు కు చీటీ వేసినాను. చీటీ పూర్తయి సుమారు ఎనిమిది నెలల కావస్తున్న డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తుందని నాకు న్యాయం చేయండని బేతంచెర్ల మండలం కొలుములపల్లి గ్రామానికి చెందిన సురేంద్రబాబు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4).ఆళ్లగడ్డకు చెందిన రామోజీరావు అను వ్యక్తి నాకు హౌసింగ్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నా వద్ద నుండి 5,50,000/-రూపాయలు డబ్బులు తీసుకొని ఒక అపాయింట్మెంట్ ఇచ్చినాడు. అది తీసుకొని హౌసింగ్ డిపార్ట్మెంట్ వద్దకు వెళ్లగా ఇది నకిలీదని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు చెప్పడం జరిగింది. నా వద్ద డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా నన్ను మోసం చేసిన రామోజీరావు పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన నాగరాజు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ స్పందించి త్వరగా సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు

# ప్రజల చేతిలో ప్రభుత్వం

## మనమిత్ర సేవలు సద్వినియోగం చేసుకోవాలి : ఇన్చార్జి-ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ



శిరివెళ్ళ : పల్లె వెలుగు -మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను వాట్సాప్ లో సులభంగా పొందవచ్చున్నారు. 9552300009 అనే మన మిత్ర వాట్సాప్ ద్వార 200 సేవలను సులభంగా పొందవచ్చున్నారు. ప్రభుత్వం సూచించిన నెంబర్ మినహా మిగిలిన నంబర్లకు మెసేజ్ లు చేసి సమాధానాలు చెప్పి మోసపోవద్దని ఈ సందరరేగా ఇన్చార్జి ఎంపీడీవో తెలియజేశారు. రేపు మంగళవారం అన్ని గ్రామ పంచాయతీలలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## సీఎం సారూ.. పట్టించుకోవాలి మీరు

జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు ఉన్నత పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలంటూ విద్యార్థులు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖలు రాశారు. గట్టు ఉన్నత పాఠశాలలోని సమస్యలపై ఆంధ్రజ్యోతిలో చదువులు గట్టెక్కేనా? శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకు లు స్పందించారు. విద్యారుల్థలో కలిసి పాఠశాల ఎదుట ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో అనేక సమస్యలు నెలకొన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు గానీ, పాలకు లు గానీ పట్టించుకోవడంలేదని జిల్లా అధ్యక్షు డు హాలీంపాష పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి 402 మంది విద్యార్థులు లేఖలు రాశారు. పాఠశాల ఎదుట నిలబడి ఆందోళన చేశారు. తాగునీటి సమస్య, మూత్రశాలలు, త రగతి గదులు, బోధనా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. గదుల కొరతతో రెండు తరగతులను కలిపి ఒకే గదిలో కొనసాగిస్తున్నారని అన్నారు. వెంట నే ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటేశ్, రఫీ, షకీల్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొంది - లాపట్టా అందుకొని

## న్యాయవాదిగా సభ్యత్వం పొందిన పీఎండి ఉస్మాన్ సార్:

**శిరివెళ్ళ : పల్లె వెలుగు** ఉన్నత విద్యలు అత్యున్నత డిగ్రీలు కలిగి ప్రధానోపాధ్యాయునిగా సమాజంలో ఎందరో విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దారు. పదవి విరమణ పొందిన ఓ అలుపెరగని మాస్టర్ నేడు లా పట్టాను సైతం అందుకోని న్యాయవాదిగా అరంగేటం చేసిన ఘనత శిరివెళ్ళ మండల కేంద్రంలోని ముల్లాపేటలో చోటు తీసుకున్నది. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ళ మండల కేంద్రం ముల్లపేటలో నివసిస్తున్న పీ ఎం డి ఉస్మాన్ సారు 2017లో ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందారు. ఉద్యోగ విరమణ అనంతరం ఎందరో విశ్రాంతి తీసుకుంటున్న సందరరేలో పీఎండి ఉస్మాన్ సార్ సమాజంలో ఎంతో



ప్రతిష్టాత్మకమైనటువంటి లా డిగ్రీ పూర్తి చేసుకొని న్యాయవాద వృత్తికి సైతం పచ్చ జెండా ఊపుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తూ సామాజిక చట్టం న్యాయం పట్ల అవగాహన కల్పించడమే తమ ధ్యేయమని ఉస్మాన్ సార్ పేర్కొన్నారు. అమరావతి హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసి భారత రాజ్యాంగం పట్ల విధేయతతో చట్టానికి లోబడి నడుచుకుంటూ న్యాయవాది వృత్తిని కొనసాగిస్తానని పీఎండి ఉస్మాన్ సార్ పేర్కొన్నారు. లా పూర్తి చేసుకోని న్యాయవాద పట్టా పొందిన అనంతరం నంద్యాల బార్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకొన్నారు. పీఎండి ఉస్మాన్ సార్ ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ వృత్తికి వన్నెతెస్తూ ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్ర నాయకునిగా ఎన్నుకోబడ్డారు. మరోవైపు సుదీరకాలంగా మర్కస్ మసీదు అధ్యక్షునిగా కొనసాగుతూ ఉన్నారు. ఇది ఇలా ఉంటే ఉస్మాన్ సార్ కూతురు ఏ సి టి ఓ గా కుమారుడు కలెక్టరేట్ లో డిప్యూటీ తాసిల్దార్ గా మరో కుమారుడు జిల్లా కోర్టులో న్యాయవాదిగా వారి వారి ఉద్యోగ విధులలో స్థిరపడి ఉన్నారు. ఉస్మాన్ సార్ ఉన్నత చదువులు అత్యున్నత డిగ్రీలు సాధించడమే కాకుండా తమ కూతురు కుమారులను సైతం ఉన్నత విద్యను అందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన అలుపెరగని బాటసారిగా ఉస్మాన్ సార్ కు నంద్యాల కర్నూలు తదితర జిల్లాల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి శుభాకాంక్షలు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## రాష్టస్థాయి జూడో అటల పోటీలకు ఆఫిఫా విద్యార్థి ని ఎంపిక :

### పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు:



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు**రాష్ట్ర స్థాయి జూడో అటల పోటీలకు శిరివెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అఫీఫా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు అన్నారు. నంద్యాల జిల్లా లో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ జూడో ఎంపిక పోటీలలో శి రివెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఆఫిఫా 48 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు తెలియ జేశారు.ఈ విద్యార్థిని విజయ వాడ కేంద్రంగా మంగళగిరిలో ఈనెల 9 ,10 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలలో పాల్గొంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి తెలియజేశారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## 22వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

## ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 22వ వార్డు అరోరా నగర్‌లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు 1వ తేదీనే అందిస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల కోసం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని చెప్పారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు ఇలాగే కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో ముందుంటుందన్నారు.



## వైసీపీ రాష్ట్ర కార్యదర్శి:

## భూమా -ను కలిసి సన్మానించిన: ఉల్లి గుర్రప్ప - ఎంపీపీ వసీం:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు**- నంద్యాల జిల్లా అళ్ళగడ్డ పట్టణంలోని భూమా కిషోర్ రెడ్డి క్యాంపు కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ని శిరివెళ్ళ వైసీపీ నేత, భూమా కిషోర్ అభిమాని ఉల్లి గురప్ప ఆధ్వర్యంలో శిరివెళ్ళ ఎంపీపీ నాయక్ వసీమ్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం భూమా కిశోర్ రెడ్డి ని పట్టు శాలువా కప్పి , పూల మాలలు వేసి ఉల్లి గురప్ప, ఎంపీపీ వసీమ్ లు ఘనంగా సన్మానించారు. అనంతరం శిరివెళ్ళ లో నెలకొన్న సమస్యలపై , రాజకీయ సమీకరణాలపై భూమా కిశోర్ రెడ్డి తో ఉల్లి - గుర్రప్ప చర్చించారు. ఈ కార్యక్రమం లో పి. పెద్ద వీర భద్రుడు , ప్రతాప్, మౌలా, ఖాజాపీర్, హబీబ్ పాల్గొన్నారు.

## మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతరాయ శర్మ, శాంతారావు బట్ లు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

### నేడు చంద్రన్న సుఖీభవ కార్యక్రమనికి ట్రాక్టర్ తో తరలిరండి:

### సింగల్ విండ గణేష్ అధ్యక్షుడు గణేష్

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఆగస్టు 04:** మడకశిరలో స్థానిక ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు నిర్వహించే చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి మండలంలోని కూటమి కుటుంబ సభ్యులు రైతులు ప్రత్యేక ట్రాక్టర్ల ద్వారా తరలి వెళ్లాలని అమరాపురం మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ తెలిపారు. మడకశిరలో నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు అమరాపురం మండల రైతులు మరియు కూటమి కుటుంబ సభ్యులు రైతులు తమ తమ ట్రాక్టర్లతో మడకశిరలో జరుగు చంద్రన్న సుఖీభవ కార్యక్ర మానికి ట్రాక్టర్ ర్యాలీకి విధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్లు జడ్పిటిసిలు సింగల్ విండో డైరెక్టర్లు ఎంపీటీసీలు సర్పంచులు మాజీ కన్వీనర్ అనుబంధ సంఘాల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు డీలర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు అధిక సంఖ్యలో రావాలని మనవి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ తెల్ల చొక్కా మరియు తెల్ల పంచ ఆకుపచ్చ రుమాలు ధరించి రావాలని వారు కోరారు.

## ప్రజలకు అందుబాటులో చంద్రన్న సంచార వైద్య సేవలు ... డాక్టర్ బాబు.





**రుద్రవరం. పల్లె వెలుగు :** మండల కేంద్రంలోని మొదటి సచివాలయంలో సోమవారం చంద్రన్న సంచార వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించినట్లు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాబు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్థానిక మండల కేంద్రంలోని మొదటి సచివాలయంలో ప్రతినెల మొదటి సోమవారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా చంద్రన్న సంచార వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. ఇందులో 104 వాహనం ద్వారా ప్రజలకు దీరకాలిక వ్యాధులతో బాధపడుతున్న బిపి, షుగర్, ఆస్తమా, కీళ్ల నొప్పులు వంటి వ్యాధులకు చికిత్స నందించి మందులు పంపిణీ చేశామన్నారు. అలాగే గరవేతులకు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి సాధారణ జబ్బు దగ్గు ,జ్వరం వంటి వ్యాధులను నిర్ధారించి తగు చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. ఈ చంద్రన్న సంచార వైద్య శిబిరం ప్రతినెల మొదటి సోమవారం స్థానిక మండల కేంద్రంలోని మొదటి సచివాలయంలో నిర్వహించడం జరుగుతుంది కనుక దీరకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరానికి వచ్చి చికిత్స పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఝాన్సీ రాణి, ఎం ఎల్ హెచ్ పి హేమ, ఏఎన్ఎం లక్ష్మీదేవి, 104 డేటా ఆపరేటర్ ప్రశాంత్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ" పేరుతో మోసం గ్యారంటీ





## చంద్రబాబు పాలనలో ముస్లిం మైనారిటీలను మోసగించిన చంద్రబాబుపై తీవ్ర ఆగ్రహం,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 4** ప్రభుత్వం మోసం చేస్తే గడప గడపకూ పోరాటమే మైనారిటీ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల్లో విశేష చైతన్యం నింపింది. పట్టణ అధ్యక్షులు కామర్తి 16వ వార్డు ఇంచార్జ్, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాది కాలంలోనే ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగించిన విధానం గురించి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రమైన విమర్శలు చేశారు. "బాబు ష్యూరిటీ %--% మోసం గ్యారంటీ" అనే నినాదంతో, ఎమ్మిగనూరు పట్టణంలోని 15వ, 16వ వార్డుల ముస్లిం మైనారిటీ ప్రాంతాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల్లో విశేష చైతన్యం నింపింది.ఈ ప్రచారం, వైసీపీ ఎంపీగా సేవలందించిన నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప అధ్యక్షతన, 16వ వార్డు ఇంచార్జ్, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్ గార్ల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ప్రజల ముందుకు వెళ్లిన నాయకులు, చంద్రబాబు ప్రభుత్వం హామీలపై మౌనాన్ని, అమలులో శూన్యతను వివరించారు. 2024 ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన 100కు పైగా హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయని ప్రభుత్వం, నేడు "సుపరిపాలన తొలి అడుగు" అంటూ మరో మోసం ప్రారంభించిందని తీవ్రంగా మండిపడ్డారు. ఇది తొలి అడుగు కాదు చంద్రబాబు రాజకీయ జీవితం చివరి అడుగని ప్రజలు అంటున్నారని తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం విషయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు 4% రిజర్వేషన్, గురుకులాల ఏర్పాటు, హజ్ భవన్‌లు, పావల వడ్డీ రుణాలు వంటి పథకాలు తీసుకొచ్చారని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాటిని మరింత విస్తరించి రూ.23 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తూ అభివృద్ధిని కొనసాగించారని పేర్కొన్నారు. పాఠశాల విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఫ్రీ కోచింగ్, ఇమామ్ మౌజన్‌లకు నెలనెలా గౌరవ వేతనాలు, మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ప్రజలు గుర్తుపెట్టుకున్నారని వ్యాఖ్యానించారు.అయితే నేడు మైనారిటీ వర్గాలు తీవ్రంగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయని పేర్కొన్నారు. పింఛన్లు నిలిపివేత, కొత్తగా మంజూరయ్యే పింఛన్లలో అపార్థత ఆరోపణలు, బలహీన వర్గాలపై కక్షసాధింపులు, స్థానిక అభివృద్ధిపై ఆటంకాలు ఇవన్నీ కూటమి ప్రభుత్వ దుర్వినియోగానికి నిదర్శనాలని పేర్కొన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యతిరేకత వ్యక్తపరచిన వారికి తప్పుడు కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, కార్యకర్తలపై కక్షసాధింపుగా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్యలని అభివరి?ంచారు. తమ వంతుగా ప్రతి గడప వద్దకు వెళ్లి నిజాలను చెప్పడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అందిన నవరత్నాలు, గ్రామ-వార్డు వలంటీర్ వ్యవస్థ, నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధుల జమ వంటి అంశాలను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని చెప్పారు. గత పాలన ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని, చంద్రబాబు హామీలను జ్ఞాపకం చేసేలా ఈ ప్రచార యాత్ర కొనసాగుతోందని పేర్కొన్నారు.బి ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్,రాష్త్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ,జిల్లా మైనారిటీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,జిల్లా యాక్టివిటి కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి, బాబా ఖాన్,జిల్లా సాంస ృతిక విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రాక్షల బజారి, జిల్లా మేధావుల ఫోరం కార్యవర్గ సభ్యులు అగ్రహారం నాగిరెడ్డి,జిల్లా గ్రీవెన్స్ సెల్ కార్యవర్గ సభ్యులు నాసీర్ అహమ్మద్,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాసిం బేగ్,నియోజకవర్గ ఐటి సెల్ అధ్యక్షులు మాచాని సోమేశ్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు ముల్ల రసూల్,పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పట్టణ మహిళ అధ్యక్షురాలు లతా రెడ్డి,పట్టణ డాక్టర్ విభాగ అధ్యక్షులు యుసూఫ్,పట్టణ బిసి సెల్ ఉపాధ్యక్షులు బోయ మణి,పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి,పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాషా,మద్దిలేటి,చాకలి నరేష్,జెరుబండి రఘువీర, కో ఆప్షన్ మెంబర్ అబ్రార్,2వ వార్డు ఇంచార్జ్ చంద్ర,18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్,25వ వార్డు ఇంచార్జ్ జి.శ్రీనివాస్ రెడ్డి,33వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఖలీల్,ఇలాఖత్,టి.కె గౌస్,ఉస్మాన్,వేణుజిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు షేక్ చాంద్,నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు షరీఫ్,సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలు, ఆకు కూరగాయల తో ఆరోగ్యం పదిలం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** పకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన పంటలు ఆకు కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ ఎం సి ఆర్ పి శివశంకర్, ఎం సి ఆర్ పి ఎల్ 2 గౌరీ అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఆకు కూరగాయల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఆకు కూరగాయలను వివిధ శాఖలకు చెందిన అధికారులు కొనుగోలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని నరసాపురం , మందలూరు గ్రామాలలో యూనిట్ ఏర్పాటు చేసి అన్ని రకాల ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్నామన్నారు. పకృతి వ్యవసాయం పద్ధతులతో పండించిన పంటలు ఆకు కూరగాయలు తినడం వల్ల మనుషుల ఆరోగ్యాలు పదిలంగా ఉంటాయన్నారు. పకృతి వ్యవసాయ పద్ధతులు రైతులు పాటించడం వల్ల వాతావరణంలో కాలుష్యము తగ్గిస్తుంది అన్నారు. భూమి సారవంతమవుతుందన్నారు. రైతులకు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. ఏటీఎం మోడల్ వల్ల రైతులకు నిరంతర ఆదాయము వస్తుందన్నారు. అందువల్ల రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి సుబ్బరాయుడు, బి నరసింహుడు,సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో ఎమ్మెల్యే రాజాసింగ్ పూజలు

**మహానంది, పల్లె వెలుగు** మహానంది క్షేత్రంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించుకున్నారు. వీరికి అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఎస్టీ రిజర్వేషన్ కోసం వాల్మీకుల ఐక్యత అవసరం.

**వాల్మీకి బోయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ళ అంజి. రిజర్వేషన్ ఇప్పుడే రాకపోతే ఎప్పుడూ రాదు. ఆదోనిలో 10,000 మందితో వాల్మీకి జయంతి జరపాలి అంజి పిలుపు. వాల్మీకుల శక్తిని చాటుదాం పోరాటాలకు సిద్ధం కండి. ఉద్యోగ,రాజకీయ అవకాశాల కోసం రిజర్వేషన్ కీలకం.**



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 4 ఆదోనిలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలని వాల్మీకి బోయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మారెళ్ళ అంజి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని దివాకర్ రెడ్డి నగర్‌లో వాల్మీకి నేతల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడారు. వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ ఇప్పుడు రాకపోతే ఎప్పుడో అంటూ ప్రశ్నించారు. రిజర్వేషన్ కోసం ఉద్యమాలు నిర్వహించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. తాజాగా విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో వాల్మీకి యువత ఉద్యోగాలు సాధించడం హర్షణీయమని, రిజర్వేషన్ లభిస్తే ఇంకా ఎక్కువ అవకాశాలు మనకు లభిస్తాయన్నారు. రిజర్వేషన్ వలన సామాజిక, ఆర్థిక స్థితిలో మార్పు తేవచ్చన్నారు. వాల్మీకి బోయ సమితి ఎటువంటి రాజకీయ పార్టీకి చెందదని, ఇది కేవలం వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధన లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. త్వరలోనే మండల, పట్టణ స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. పార్టీలకతీతంగా ప్రతి వాల్మీకి ముద్దుబిడ్డ ఉద్యమానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వాల్మీకి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగడి కృష్ణ?, రామకృష్ణ?,వెల్డర్ ఉరుకుంద, రంగస్వామి పెద్దయ్య,వాల్మీకి రంగ,ప్రెస్ రిపోర్టర్ రంగన్న,చిన్న బజ్జి,రమేష్,రాము, హనుమంతు, శేఖర్,తిమ్మాకేశవ,వీరాంజనేయులు,సుబ్బు,అంజి, లింగరాజు,మురళి,వంట మాస్టర్ సూరి,మాధవరెడ్డి,నరసింహ, మహేంద్ర, నాగేంద్ర, నాగరాజు, ఉరుకుంద,మధు,ప్రతాప్, చెన్నకేశవ,మధు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు నుండి జాలవాడి, కబలదిన్నె మీదుగా మాలపల్లి రోడ్డు సమస్యపై బీఎస్పీ పార్టీ ధర్నా,,, ,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 4 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోనే ఎమ్మిగనూరు నుండి జాలవాడి, కంబలదిన్నె, మాలపల్లి గ్రామాల మీదుగా ఉరుకుంద పుణ్యక్షేత్రానికి చేరుకోవడానికి చాలా సులభమైన మార్గం అలాంటి రోడ్డు 16 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాల నిర్లక్ష్యం వహించడం వల్ల గుంతలు గుంతలుగా మారడం జరిగింది.ఈ రోడ్డు వల్ల భక్తులు ప్రయాణించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఈ రోడ్డు మీదుగా ఉన్నటువంటి గ్రామాలలోని సామాన్య ప్రజల ప్రయాణానికి చాలా ఇబ్బందికరంగా మారినది. ఎందుకంటే విద్య , వైద్యం , ఉపాధి కోసమై ఎమ్మిగనూరు పట్టణానికి చేరుకోవడానికి ఈ మార్గం ఎంతో ఉపయోగకరం అలాంటి రోడ్డు గుంతలు గుంతలుగా మారడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు దుస్థితి వల్ల డెలివరీ కోసమై గర్భిణీ స్త్రీలను మొరుగైన వైద్యం కోసం ఎమ్మిగనూరు పట్టణానికి తీసుకెళ్తున్నటువంటి సమయంలో రోడ్డు మార్గంలోనే డెలివరీ అయ్యేవిధంగా ఈ రోడ్డు దుస్థితి ఉందని బిఎస్పి పార్టీ నాయకులు మాట్లాడారు.దీనిపైన గతంలో ఉన్న వైసిపి పార్టీ నిర్లక్ష్యం వల్ల ఈ రోడ్డు ఇంకా ప్రయాణికులు ప్రయాణించడానికి అనుకూలం లేకుండా పోయింది. ఇప్పుడైనా కూటమి ప్రభుత్వంలో అధికారులు వెనువెంటనే చర్యలు తీసుకొని రోడ్డును వేయాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ పాల్గొని ఈ ప్రభుత్వాలు హైవే రోడ్లమీద శ్రద్ధ చూపినంతా సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఆర్%&% రోడ్లపై శ్రద్ధ చూపడం లేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా కర్నూలు జిల్లా అధ్యక్షులు గురిపి సమేలు వైసిపి ప్రభుత్వం ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం రోడ్డు సమస్యల పైన నిర్లక్ష్యం వహిస్తే ఎంతవరకైనా మేము సహించేది లేదని లేదని వీలైతే ఈ రోడ్డు సమస్యపై కలెక్టర్ ఆఫీస్ ముట్టడికైనా మేము వెనకాడమని మాట్లాడారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షుడు అయినా బోయ రవికుమార్ కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ రోడ్ల కోసం కేటాయించినటువంటి డబ్బులు ఏమయ్యాయి. ఇప్పటివరకు ఏ రోడ్డు ఎక్కడ వేయించారు అని కూటమి ప్రభుత్వంలో ఉన్నటువంటి పంచాయతీ రాజా శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సామాన్య ప్రజలకు తెలియపరచవలసిన బాధ్యత ఉంది అని ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తలు బోయ ఉరుకుంద, కటిక భాష, వడ్డే నరసన్న, వడ్డే ఈరేష్, స్వామి దాస్, నరసప్ప, ఏసన్న,ఉలిగప్ప, చిన్న యేసు, పెద్ద నరసయ్య మరి ముఖ్యంగా మహిళలు రత్నమ్మ, భీమక్క, బజారమ్మ, మేఘలత పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపినారు ఇంకా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# రైతులకు యూరియా ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకుంటా





**బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్**

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 4 కూటమి ప్రభుత్వాన్ని అబాసులపాలు చేస్తున్న నందవరం మండల వ్యవసాయ అధికారులు మరియు ప్రాథమిక వ్యవసాయ సంఘ సొసైటీ కార్యాలయ అధికారులు..ఈ రోజు దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ నందవరం మ%శ్%డలకేంద్రం లోని వ్యవసాయ కార్యలయాన్ని మరియు ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యలయాన్ని సందర్శించారు.

రైతుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి కూటమి ప్రభుత్వం రైతులకు ఎన్నోవిధాలుగా ఆదుకోవాలని ప్రయత్నం చేస్తుంటే అధికారుల నిర్లక్ష్యం మరియు అవినీతి చర్యలవలన ఈ రోజు అన్నదాతలకు యూరియా దొరక్క పక్క రాష్ట్రాలనుండి తెచ్చుకొనే పరిస్థితి వచ్చింది. వ్యవసాయ కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారిని ఈ విషయము గురించి మరియు రైతులకు దాదాపుగా 213 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ యొక్క వివరాలు రికార్డులు చూపించమని కోరగా మా దగ్గర రికార్డులు లెవు అని 2022 వ సంవత్సరానికి సంబంధించిన రికార్డులు చూపిస్తుంటే అందరు ఆశ్చర్యానికి గురికావటం విశేషము. మాచాపురానికి 25 మెట్రిక్ టన్నుల యూరియా, సోమలగూడూరుకు దాదాపుగా 65 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామనిచెప్పారు మరి మండల కేంద్రమయిన నందవరం కు మాత్రం కేవలం 25 మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే రైతులకు పంపిణీ చేశామని చెప్పడం చాలా బాధాకరం.ముగతి గ్రామానికి ఒక్క బస్తా యూరియాను ఇవ్వలేకపోయారు.అలాగె సొసైటీ లో కూడా యూరియా పంపిణీకి సంబంధించిన రికార్డులు లేవని చెప్పడం అధికారుల అవినీతికి ఇది పరాకాష్ట అని అన్నారు. సొసైటికి దాదాపుగా 4380 బస్తాల యూరియా పంపిణీ చేశామని అన్నారు కానీ పంపిణీకి సంబంధించిన రైతులవివరాలు లేవని అధికారులు చెప్పడం కొసమెరుపు.ఈ విషయం మీద జిల్లా కలెక్టర్కు కీ పిర్యాదుచేస్తామని చెప్పారు.మండల వ్యవసాయ కార్యాలయంలోనూ మరియు సొసైటీలోను రైతుల దొంగ వేలిముద్రలు వేసి సగానికి సగము యూరియా లోడులను ప్రక్కదారి పట్టించి రైతులకు అధికారులు అన్యాయం చేశారని అన్నారు.యూరియా కుంభకోణంలో అవినీతికి పాల్పడిన ఏ అధికారిని వదిలిపెట్టే పరిస్థితి వుండదని రైతులకు న్యాయం చేసేంతవరకు పోరాడుతామని అలాగె అవినీతికి పాల్పడే అధికారులను ప్రశ్నించే హక్కు మన భారత రాజ్యంగం ప్రతి పౌరుడికి కల్పించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు , వాల్మీకి నాయకులు తోట పాండు, %ూజ% కాలనీ నాయకులు కె శివ, దానియల్, ముస్లిం మైనారిటీ నాయకులు సుభాన్ మరియు అబ్బుల్, మిసల్లా , గని, చాకలి హనుమన్న, తలమారి నాగరాజు, చాకలి శంకర్ పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు. ఫ్యాక్షన్ జోన్స్ సీఐ ప్రభాకర్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఫ్యాక్షన్ జోన్స్ సీఐ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది గ్రామం ఈశ్వర్ నగర్ లో మహానంది ఎస్ఐఎన్. రామ్మోహన్ రెడ్డితో కలిసి పర్యటించారు. అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దు అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తెచ్చి, సమస్య పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ వాడకం, ట్రాఫిక్ నిబంధనలు,గంజాయి, మత్తు పదార్థాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, బహిరంగంగా వాహనాలు వేలం ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి...



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 4 కర్నూలు జిల్లాఎమ్మిగనూరు ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ స్టేషన్ న%శ్%డు వివిధ ఎక్సైజ్ నేరములలో పట్టబడి సీజ్ చేయబడిన 25 వాహనములు, తేది: 07.08.2025 గురువారం నాడు 10.00 గంటలకు ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ సూపరింటెండెంట్,సుమర్లంలో ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ స్టేషన్, ఎమ్మిగనూరు నందు బహిరంగ వేలం నిర్వహించబడును అని ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ రమేష్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలియజేశారు ఆయన మాట్లాడుతూ ఈ వాహనాల వేలంలో ఆసక్తి కలవారు ఎవరైనా సరే దరఖాస్తు రుసుము చెల్లించి వేలం నందు పాల్గొనవచ్చు అని.ఇతర వివరములకు ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ స్టేషన్ ఎమ్మిగనూరు నందు సంప్రదించాలని అలాగే వాహనాల వేలంలో పాల్గొనే వాళ్లు ఈ కింద తెలిపిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, రమేష్ రెడ్డి తెలియజేశారు

# అమ్మవడి వచ్చింది కానీ తల్లికి వందనం ఇంకా రాలేదు..?

**- సూపర్ సిక్స్ అంటూ కూటమి ప్రభుత్వం మోసం - ఓ మహిళ ఆవేదన...**

**- ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ అంటూ అపద్దపు హామీలు- వైసీపీ నేతలు ఫైర్...**



పల్లె వెలుగు ప్రతినిధి షబ్బీర్ పా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 04 :- వైసీపీ అధిష్టానం శ్రీకారం చుట్టిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమను మంత్రాలయం నియోజకవర్గం వైసీపీ హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు పెద్దకడుబూరు మండల పరిధిలోని తారాపురం రంగాపురం, చిన్నకడుబూరు గ్రామాలలో సోమవారం మండల వైసీపీ నేతల ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లడం జరిగింది... ఈ కార్యక్రమంలో భాగంగా మండల వైసీపీ నేతలు గడప గడప కు తిరిగి ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ అంటూ మ్యానిఫెస్టోను ప్రజలకు చూపించి, మాయ మాటలతో అధికారంలోకి వచ్చి, ప్రజలను అతి దారుణంగా మోసం చేసి పథకాలను ఎగనామం పెట్టడం జరిగిందని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ( బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ ) అనే కరపత్రంతో ప్రతి గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చెప్పిన హామీల పిడిఎఫ్ కలిగిన క్యూర్ కార్డును స్కాన్ చేసి, మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలను ప్రజలకు గుర్తుచేశారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేసింది ఏమిలేదని, ప్రజలకు తెలియజేస్తూ, కూటమి చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసంను వివరించారు...

- **అమ్మవడి వచ్చింది కానీ తల్లికి వందనం ఇంకా రాలేదని ఆవేదనతో ఓ మహిళ ?** బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజలతో మూలాఖాత్ అయినా కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, పెద్దకడుబూరు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి , బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్రారెడ్డి మరియు తదితర వైసీపీ నేతలతో ఆ గ్రామ మహిళ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మూడు సార్లు అమ్మఒడి వచ్చింది కానీ, ఈ కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పైసలు ఇంకా రాలేదని తన ఆవేదన వ్యక్తపరిచింది. డబ్బులు రాలేదని అధికారుల దగ్గరకు, గవర్నమెంట్ ఆఫీసులకు కూడా వెళ్లడం జరిగిందని అయితే ఎక్కడికెళ్లిన తనకు న్యాయం జరగలేదని వారితో తన గోడు వెళ్ళగక్కింది... ఆమె మాటలు విన్న వైసీపీ నేతలు ఆమెకు న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి తెలిపి ఖచ్చితంగా ఆమెకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసానిచ్చారు... పేద ప్రజలకు ఈ పథకాలను అందించే బాధ్యత ఈ మండలంలోని కూటమి నాయకులపై లేదా అని వారు మండిపడ్డారు... ఇప్పటికైనా గ్రామాల్లో వెళ్లి తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలు పేద ప్రజలకు అందాయా లేదా అని కూటమి నేతలు మరియు సంబంధిత అధికారులు ఆరా తీసి పేద ప్రజలకు న్యాయం చేయాలనీ పత్రిక ప్రకటనలో తెలియజేశారు...

# తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

తిరుపతి చీఫ్ బ్యూరో ఆగస్టు 4 పల్లె వెలుగు తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సోమవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తన సోదరులు బండారు శ్రీనివాస్, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఎమ్మెల్యేకి, కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామి వారి కృపాకటాక్షాలతో రాష్ట్రం,రాష్ట్ర ప్రజలు,కొత్తపేట నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు దర్శనానంతరం ఎమ్మెల్యే బండారు తెలిపారు.



# ఉచిత స్టడీ హాల్ ఏర్పాటు ప్రశంసనీయం :

నందికొట్కూరు ఆగస్టు 4 పల్లె వెలుగు పట్టణంలోని స్థానిక కె జి రోడ్డు పక్కన భరత్ కాంప్లెక్స్ నందు విద్యార్థి సంఘ నాయకులు వేటూరి రంగ స్వామి ఆధ్వర్యంలో ఉచిత స్టడీ హాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా ఎస్.జి.యఫ్ సెక్రెటరీ శ్రీనాథ్ పెరుమాళ్ళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ నందికొట్కూరు లో నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధపడటానికి ఈ స్టడీ హాల్ చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ స్టడీ హాల్ ఏర్పాటు కొరకు అమెరికా లో నివాసముంటున్న విశ్రాంత డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కన్నా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారన్నారు. తాను కూడా ఈ స్టడీ హాల్ ఉపయోగార్థము తన తండ్రి గారి పేరుమీద ఏర్పాటైన "రత్నం ఫౌండేషన్" ద్వారా ఉచితంగా కుర్చీలు ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ భాస్కర్ ,సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి , ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రాజన్న, విజయ్, రియాజ్, నవీన్, సాగర్, తేజ, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డే మాజీ సీఎం జగన్

## ఎమ్మిగనూరుకు రైల్వే లైన్ డిపిఆర్ ఆమోదమైంది
## 200పైగా కోట్లతో బైపాస్ రోడ్డు కూడా ఆమోదం
## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 4** 2008లో ఎమ్మిగనూరులో డ్రైనేజీ పనులకు ప్రభుత్వం రూ 36 కోట్లు విడుదల చేసినా నాటి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పనులు చేయించలేక పోయారని ఎమ్మెల్యే విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరులో 2008లో ప్రారంభమైన (యుజీడి) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ కమిషన్ వేయిస్తామన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యాసంస్థలతో పాటు ఎమ్మిగనూరులోనూ ఈ ఏడాది ప్రవేశాలు తగ్గాయంటూ ఓ దినపత్రికలో అసత్య కథనాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది అధికంగా విద్యార్థులు చేరారని ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను గాడిలో పెట్టారని, గత వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు పేరుతో దోపిడికి గురైన విద్యావ్యవస్థను సరిచేసుకుంటూ వస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పది సెంట్లు ఉన్నవారు అర్హులని, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 38,318 మంది రైతులకు 26 కోట్లు వారి అకౌంట్లో మొదటి విడత నగదు జమ అయిందని తెలిపారు. ఇవన్నీ జరిగిన మంచిని చెడుగా చూపడం మంచి పద్ధతి కాదని దీన్ని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చే కిసాన్ నిధులతో కలిసి ఏటా రైతులకు రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల్లో స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. 2014లో తాను గెలిచాక 95 శాతం డ్రైనేజీ పనులు పూర్తిచేశామని వెల్లడించారు. 2019 ఎన్నికల్లో గెలిచిన కేశవరెడ్డి అవే పనులకు మళ్లీ రూ 26 కోట్లు కావాలని నాటి ఆర్థిక మంత్రి బుగ్గనని కోరినా రూపాయి కూడా విడుదల చేయలేదని గుర్తు చేశారు. తమ హయాంలో డ్రైనేజీ పనులు పూర్తిచేశామని ఇప్పుడు వైసీపీ నేతలు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.వైసీపీ ఇంచార్జ్ బుట్టా రేణుక వారి వర్గం ఆరోపణలు మేరకు కేశవరెడ్డిపై విచారణ కమిషన్ వేయించడంతో పాటు డ్రైనేజీ పనులు కూడా చేపడతాం అని తెలిపారు. మద్యం కుంభకోణంలో అందరి వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని పక్కాగా సాక్ష్యాధారాలు సేకరించి ప్రభుత్వం సరైన సమయంలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చేశారు. మద్యం స్కామ్‌లో ఎవరూ తప్పించుకోలేరని పేర్కొన్నారు. అలాగే నా తండ్రి మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి కళ. ఎమ్మిగనూరు రైల్వే లైన్ డిపిఆర్ ఆమోదం అయిందని తెలిపారు. అలాగే ఆర్డీఎస్ ప్రాజెక్టును పున ప్రారంభించడం జరుగుతుందని, ఎమ్మిగనూరుకు 200 కోట్లతో బైపాస్ రోడ్డు కూడా ఆమోదం అయినట్లేనని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ కౌన్సిలర్లు, మండల కన్వీనర్ లో, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రెండు నెలలు అత్యంత కీలకం వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకోవాలి





## ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి

**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** అంటు వ్యాధులు నియంత్రణలో రానున్న రెండు నెలలు అత్యంత కీలకమని, వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్,ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ డాక్టర్ వాసం వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు నియంత్రణపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్త నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యాధిసోకిన వ్యక్తులకు వెంటనే వైద్య సేవలు అందించడమే కాక, ఫాలోఅప్ చేయడం కూడా అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 200 మెడికల్ క్యాంపులు నిర్వహించామని,జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో ఇంటింటి జ్వర సర్వేలు నిర్వహించి పకడ్బందీగా నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ సందరరేగా మలేరియా, డెంగీ నమోదైన కేసుల వివరాలను మండలాల వారిగా అడిగి తెలుసుకున్నారు. 2023 వరదల సమయంలో ప్రజలు,పశువులు ప్రాణాలు కోల్పోయారని, ఇండ్లు కూడా దెబ్బ తిన్నాయని ఈ జిల్లాలో కలెక్టర్ గా విధులు నిర్వహించానని గుర్తు చేసుకున్నారు. విపత్తులు సమయంలో యంత్రాంగం సమర్థతతో విధులు నిర్వహించిందని, కష్ట కాలంలో ఉన్న ప్రజలకు విశేషమైన సేవలు అందించారని గుర్తుచేస్తూ,అంటువ్యాధులు ప్రబల కుండా వైద్య సిబ్బంది చేసిన సేవలను ప్రశంసించారు.ఈ కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముండటంతో పారిశుధ్యంపై అధిక దృష్టి పెట్టాలని, మురుగునీరు నిలిచే ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి జరుగకుండా బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు.ప్రాణాంతక వ్యాధుల నుండి ప్రజలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.వైద్య సేవలకు జిల్లాలో ఎలాంటి మందుల కొరత లేదని స్పష్టంచేశారు.ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో తనిఖీ సందరరేగా ల్యాబ్ టెక్నీషియన్ల పనితీరు, టి హబ్ పరిశీలించామని తెలిపారు.ప్రజలు వైద్య సేవలకు క్యూ లైన్‌లో ఉన్నారని, రద్దీ లేకుండా ఓపి సేవలు సత్వరమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహదేవపూర్,కాటారం ఆసుపత్రులను పరిశీలించానని, పారిశుధ్యం మెరుగ్గా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఇదే సూర్తితో రానున్న రోజుల్లో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండి వైద్య సేవల్లో జిల్లాను నిలపాలని స్పష్టం చేశారు.బొప్పారం గ్రామంలో బాలిక డెంగీ వ్యాధికి గురైన కోలుకున్న సమాచారం తెలుసుకున్న ప్రాజెక్టు డైరెక్టర్ గ్రామంలో పర్యటించి అందించిన వైద్య సేవలను బాలికను అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది సేవలు బాగా అందించారని, తనను ప్రాణాంతక వ్యాధి నుండి రక్షించారని బాలిక తెలుపగా వైద్య సిబ్బందిని అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను అభినందించిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్...వాసం వెంకటేశ్వర రెడ్డి మీ జిల్లాకు యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్ ఉన్నారని, తాను విద్యా,వైద్య రంగాలకు అత్యంత.ప్రాధాన్యతనిస్తూ ఎపుడు చూసిన క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటారని అభినందించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంటు వ్యాధులు నియంత్రణకు తీసుకున్న.ముందస్తు చర్యలు వివరించారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జ్వరాలు ప్రబలిన ప్రాంతాల్లో అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు. గత సంవత్సరం అంటు వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో ఈ సంవత్సరం ముందస్తుగా వైద్య క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వివరించారు.ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## డా"వాసం వెంకటేశ్వర్ రెడ్డి
## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం రేగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందరరేగా ఆసుపత్రిలోని వైద్య సేవల అమలు, పారిశుధ్య పరిస్థితులు,సిబ్బంది హాజరు,ఔషధాల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు.ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ,రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరుపై వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్,ఔట్ పేషెంట్ విభాగాలు,ఇంటర్నల్ వార్డులు, మందుల నిల్వ స్టోర్ ను ఆయన తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య సేవలపై చాలా ఫోకస్ చేస్తుందని విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్య శాలలు కీలక భూమిక వహించాలని అన్నారు.పారిశుధ్యం,మందుల లభ్యత,సిబ్బంది హాజరు తప్పనిసరిగా నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రజల్లో వైద్య సేవలపై నమ్మకం కలిగించేలా సేవలు అందించాలి అని తెలిపారు.వైద్య సిబ్బంది సేవలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని,ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ప్రత్యేకంగా ఆదేశించారు.అనంతరం రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకులు నాగరాజు,ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి,ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.





# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవారం పూజలు

## ఆలయంలో భక్తుల కోలాహలం
## స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం మండలం కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందరరేగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం రెండవ సోమవారం సందరరేగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## శ్రీ పర్వత పర్వతవర్ధిని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేష చార్యులు ఎమ్మెల్యే పూర?కుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసం పొందే విధంగా పనిచేయాలి
## జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** విధి నిర్వహణలో ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించగా,జిల్లా నలుమూలల నుండి 21 మంది ప్రజలు, ఎస్పీ కి నేరుగా తమ సమస్యలను తెలిపారు.సమస్యలను విన్న వెంటనే ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాల వచ్చి, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు, పోలీసుల పట్ల గౌరవం నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.బాధితుల సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి,బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.

## విద్యా,వైద్యం,వ్యవసాయ,పోషణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధనతో జిల్లాకు అవార్డు :జిల్లా కలెక్టర్
## అన్ని శాఖల అధికారులు,సిబ్బంది కలెక్టర్ ను శాలువా,మెమెంటో తో సన్మానం

**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** సమిష్టి కృషితోనే సంపూర? తా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సంపూర?తా అవార్డు సాధించిన సందరరేగా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను శాలువా, మెమెంటో తో సన్మానించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఎంపిక చేసిన మహా ముత్తారం, పలిమెల మండలాలను యాస్పి రేషన్ బ్లాకులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల్లో విద్యా, వైద్యం, వ్యవసాయ, పోషణ రంగాలలో గణనీయమైన పురోగతి సాధనతో మన జిల్లాకు అవార్డు లభించిందని తెలిపారు. ఇది మన జిల్లాకు లభించిన గొప్ప గౌరవమని, ఇదే స్ఫూర్తితో సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రసంగ పాఠం తయారు చేయాలని డిపిఆర్వో ను ఆదేశించారు. ఇందుకు గాను అన్ని శాఖల అధికారులు 5వ తేది వరకు ప్రగతి నివేదికలు ఇవ్వాలని వారం రోజుల ముందుగానే సమాచారం ఇవ్వడం జరిగిందని మంగళవారం వరకు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.







# ప్రజావాణి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజావాణిలో 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ అశోక్ కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలో కేంద్రంలో మహా సంపర్క అభియాన్ లో భాగంగా (ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు) కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ముందుగా కోటగుళ్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి డోర్ స్టిక్కర్ వేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ..ఇంటింటికీ బీజేపీ ప్రతి ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమం గ్రామ స్థాయిలో బీజేపీ బలాన్ని పెంపొందించేందుకు తీసుకున్న ఒక కార్యాచరణ. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం, బీజేపీ పాలన విశేషాలను తెలియజేయడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. మోడీ గారు గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎన్నో ప్రజానుకూల పథకాలను ప్రవేశపెట్టారు.కాంగ్రెస్ గారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తే మోదీ గ్యారంటీతో మేలు చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ శక్తిని పెంచాల్సిన అవసరం ఉంది. ప్రతి ఇంటికి వెళ్లి నిజాలు చెప్పాలి కాంగ్రెస్ మోసాలను బహిరంగపర్చాలి బీజేపీ అభివృద్ధిని చూపించాలి.ఇంటింటికీ బీజేపీ అనేది కేవలం నినాదం కాదు ప్రజల నమ్మకానికి ప్రతీక. మోడీ పాలనను గుర్తించి ప్రజల ఆశయాలను నెరవేర్చే పార్టీగా బీజేపీని నిలబెట్టే బాధ్యత ప్రతి కార్యకర్తదే అని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బిజెవైఎం రాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్,మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్,పున్నమి చందర్,మల్లన్న,రాణి,మేకల సమ్మయ్య,గుండా సంపత్,మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి,కుక్కముడి రమేష్,బూత్ అధ్యక్షులు పెంద్యాల శ్రీకాంత్,భూక్య హరిలాల్,దూడపాక సతీష్,రేపాక సంతోష్,దేవనూరు భార్గవ్,ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు మనోధైర్యాన్ని భద్రత భరోసా కల్పిస్తా

## కీసర సిఐ ఆంజనేయులు

## నూతన సిఐ ఆంజనేయులు ను సన్మానించిన ఆర్ జి కే కాలనీ మాల సంఘం సభ్యులు




**కీసర,ఆగస్టు 04,():** కీసర నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించినటువంటి సిఐ అర్వపల్లి ఆంజనేయులు ను ఆదివారం రోజున ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... కాలనీ లోని పలు సమస్యలు తీర్చాలని,ప్రజలకు మనోధైర్యాన్ని భద్రత భరోసా తో పాటు ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీసు శాఖ అంటే శ్రీరామరక్ష లాగా ఉండాలని నూతన సిఐ ఆంజనేయులు ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు అరిగ నాగరాజు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ కమిటీ ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెలేఫేర్ అసోసియేషన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ,ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ సానాది సాయిబాబ, కాలనీ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాధాక ృష?, మాల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు దుబాయ్ రాజు,మాల సంఘం కమిటీ సభ్యులు కె.వి రావు,గ్యాస్ వెంకటేష్,జనార్దన్,గాలి శ్రీను,మాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హేమంత్ సొరెన్ ను దగ్గరకు తీసుకుని ఓదార్చిన ప్రధాని మోదీ..


తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. ఆయన్ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందరరేగా వారిద్దరి మధ్య భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన ఈ ఆత్మీయత అందరినీ కదిలించింది.ఝార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సొరెన్ సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

# కాలేశ్వరం ప్రాజెక్టు మీద పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ కార్యక్రమం.



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (పల్లె వెలుగు న్యూస్)** కాలేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న కాంగ్రెస్ నాయకుల యొక్క దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని కోరుతూ.... మంగళవారం ఉదయం 12: 00 గంటలకు హైదరాబాదులోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కాలేశ్వరం ప్రాజెక్టు మీద పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ దిశా నిర్దేశం చేయనున్నారు. బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు మరియు మాజీ ఆర్థిక మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు పవర్ ప్రజెంటేషన్ ద్వారా చెప్పిన విషయాలు ములుగు జిల్లా కేంద్రంలోని నార్టీ కార్యలయంలో %బాజుణ% స్రీన్ ద్వారా ప్రసరాన్ని విక్షించే విదంగా ఎర్పట్లు చేయనైనది. ఆ ప్రసరాలను విని రాబోవు కాలంలో జరిగే రాజకీయ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలనే అంశం మీద మరియు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని కోరుతున్నాము. కావున ఈ కార్యక్రమానికి ములుగు నియోజకవర్గం నుండి అన్ని మండలాల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు హాజరై విజయవంతం చేయగలరు.

## హిందూ పండగల సంస్కృతి సంప్రదాయాల గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించిన బజరంగ్ దళ్ సభ్యులు...



**ములుగు జిల్లా ప్రతినిధి వెంకటాపూర్ (రామప్ప) (పల్లె వెలుగు న్యూస్) ఆగస్టు 4.** వెంకటాపూర్ భజరంగ్దళ్ శాఖ ఆధ్వర్యం లో భాగంగా రాఖీ పండగ సందరరేగా వెంకటాపూర్ మండలంలో ఉన్న పాఠశాలలో రాఖీ పంపిణీ హిందు పండుగల గొప్పతనం సంస్క ృతి సాంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించి రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో భాగంగా వెంకటాపూర్ శాఖ ఆధ్వర్యులు పిడిసిల్ల శివకుమరాచార్యులు ,పబ్బ శివరాజ్,బొమ్మ ఆకాష్, ఉప్పల వినయ్ కుమార్, వవిల్ల సాయి , జంగలి సాయితేజ తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల సరఫరా సజావుగా కొనసాగుతుంది ఎలాంటి కొరత ఉండదు :జిల్లా కలెక్టర్

## ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ



**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో ఎరువుల సరఫరా,పంపిణీ వ్యవస్థను సమీక్షించే భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం రేగొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి చెందిన ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందరరేగా కలెక్టర్ స్టాక్ రిజిస్టర్,స్టాక్ బోర్డు,ఎరువుల నిల్వలు,కొనుగోలు రసీదుల పుస్తకాలను పరిశీలించి ఎరువుల సరఫరా మరియు పంపిణీపై అధికారులను ప్రశ్నించారు.రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని సూచించారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న రైతులకు ఎరువులు అందించడంతో పాటు పాసుపుస్తకాలు లేని రైతులకు ఆధార్ కార్డును ప్రామాణికంగా తీసుకుని ఎరువులు తీసుకునే అవకాశాన్ని కల్పించామన్నారు.జిల్లాలో ఎరువుల సరఫరా సజావుగా కొనసాగుతుందని,ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు తమ అవసరాల మేరకు ఎరువులు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఎరువుల సరఫరాలో పారదర్శకతను పాటించాలని, దుకాణాల వద్ద స్టాక్ బోర్డులను ప్రతి రోజూ అప్డేట్ చేయాలని, అక్రమాలను సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రేగొండ తహసీల్దార్ శ్వేతా తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన బండారి పోచమ్మ కుటుంబాన్ని పరామర్శించిన గ్రామస్తులు.



**భూపాలపల్లి ఆగస్టు 04 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బండారి పోచమ్మ అనారోగ్యంతో మృతి.ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ఆదేశానుసారం మృతురాలీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ గ్రామ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి,కాంతాల సమ్మిరెడ్డి,పున్నం రఘుపతి రెడ్డి,వార్డ్ మెంబర్ మామిడాల శరత్,ఓరుగంటి కుమార్, చుక్క నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో ఆవు మృతి.


## రైతుకు సుమారుగా లక్ష రూపాయల నష్టం.

## నష్టపరిహారం ఇచ్చి రైతును ఆదుకోవాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్న రైతు



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 04** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన తోకల లక్ష్మయ్య. ఆవు కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది. గ్రామస్తుల మరియు బాధితునీ కథ నం ప్రకారం సోమవారం మధ్యాహ్నం సుమారుగా మూడు గంటల 30 నిమిషాలకు మొట్ల పల్లిలోని పల్లె ప్రక ృతి వనం ముందు జమ్మికుంట రోడ్డుకు గల ట్రాన్స్ పరం దగ్గర ఆవు మేత మేస్తూ ట్రాన్స్ పరం వైర్లకు తాకడంతో ఆవు అక్కడికక్కడే చనిపోయింది. రైతుకు సుమారుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం విద్యుత్ అధికారులు నష్టపరిహారం ఇప్పించి రైతును ఆదుకోవాలని రైతు మోర పెట్టుకున్నాడు.

## డబ్బా పాలు వద్దంటున్న అంగన్వాడి కేంద్రం తల్లిపాలే శిశువుకు మేలు జరుగుతుంది



**రంగారెడ్డి రాజేంద్రనగర్ ( పల్లె వెలుగు ప్రతినిధి) :** అప్పుడే పుట్టిన శిశువుకు తప్పనిసరిగా మర్రు పాలు తాగించాలని అప్పుడే శిశువు చురుకుగా ఉషారుగా ఉంటుందని బండ్లగూడ అంగన్ వాడి కేంద్రం వి.నాగలక్ష్మి అన్నారు. ఇంటిగ్రేటెడ్ చిల్డ్రన్స్ డెవలప్మెంట్ సొసైటీ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ కిస్మత్ పూర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం 2 ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం నుంచి బండ్లగూడ బస్ స్టాప్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందరరేగా నాగలక్ష్మి మాట్లాడుతూ.... అమ ృతం లాంటి తల్లి పాలు తాగిన బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా తల్లీ,బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు.శిశువుకు మొదటి టీకా ముర్రుపాలు అని, ముర్రుపాలు తాగిన బిడ్డ ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. శిశువుకు తల్లి పాలు ఎప్పుడైనా ఎక్కడైనా తాగించవచ్చని తల్లిపాలు ఇచ్చే ముందు బ్రెస్ట్ శుభ్రం చేసుకుని తల్లిపాలు పడితే బ్రెస్ట్ క్యాన్సర్ రాదన్నారు. ముర్రుపాలు ఎల్లో కలర్ లో జిగటగా ఉంటాయని, తల్లిపాలు వల్ల కలిగే లాభాలను వివరిస్తూ డబ్బా పాలు తాగించవద్దని బాలింతలకు ఆమె సూచించారు. శిశువుకు డబ్బా పాలు తాపిస్తే కల్తీ వాటర్ వల్ల వాంతులు, విరోచనాలు, బిడ్డ ఎదుగుదల కుంటుపడుతుందని, బరువు తగ్గడం లాంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. అందుకే తప్పనిసరిగా శిశువులకు ఆరు నెలల పాటు తల్లిపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ విజయ గరిణేలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న ఆప్కాబ్

**సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి..ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యం**

**సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను ప్రజలతో మమేకం చేసే దిశగా అడుగులు**

**ఘనంగా ఆప్కాబ్ 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు**

**ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి/ విజయవాడచీఫ్ బ్యూరో - ఆగస్ట్ 4:పల్లె వెలుగు ఆప్కాబ్ రాష్ట్రంలోని సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నాడి వంటి సేవలందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విజయవాడలో గవర్నర్ పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ ( ఆప్కాబ్) 62వ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా ప్రయోజనం పొందుతున్న రైతులకు, మహిళా సమాఖ్యలకు, యువతకు, సహకార సంఘాల సభ్యులకు, అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పెట్టుబడుల కోసం సకాలంలో రుణాలు అందిస్తూ, వ్యవసాయ అభివృద్ధికి ముఖ్య భుజంగా ఆప్కాబ్ నిలుస్తోందని తెలిపారు. సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి, ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ బ్యాంకు వ్యవస్థ పట్ల ప్రభుత్వం సంపూర? నిబద్ధతతో ఉందని, సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను మరింత ప్రజలతో మమేకం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డీసీసీబి, పిఏసిఎస్, ఆప్కాబ్‌లు వంటి సంస్థలు కమర్షియల్ బ్యాంకులు రాని గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నాయని కొనియాడారు.

**పేద వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ** గ్రామాల్లో పేదవారికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వడం, వారి అభివృద్ధికి ఆప్కాబ్ వ్యవస్థ ఎంతో దోహదం చేసిందన్నారు. ఈ విషయాన్ని మనందరం గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఒకప్పుడు కేంద్రంలో ఈ వ్యవస్థకి వీడిగా మంత్రిత్వ శాఖ ఉండేది కాదని, 2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ శాఖ యొక్క విలువలను తెలుసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు వ్యవసాయం, కోపరేటివ్ అని ఈ రెండు రంగాలను అభివృద్ధి చేయాలంటే ఆర్థికంగా వారికి సహాయం చేయాలని, ఆర్థికంగా సహాయం చేయాలంటే ఆప్కాబ్ చాలా ముఖ్యమైనటువంటి వ్యవస్థగా రూపుదిద్దుకోందని తెలిపారు. ఒకప్పుడు రుణాలు ఇవ్వడానికి మాత్రమే ఉపయోగించుకునే ఆప్కాబ్ నేడు రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందిస్తూ మరొక ముందడుగు వేసి మెడికల్ షాపులు, పెట్రోల్ బంకులు నిర్వహణ వలన ఈ వ్యవస్థ బోలోపేతానికి చాలా ఎక్కువగా కృషి చేస్తున్నామని అన్నారు.

**విజనరీ నేత చంద్రబాబుతోనే టెక్నాలజీ సాకారం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడైనా సరే టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలు చేయాలన్నా, సరికొత్త టెక్నాలజీని ప్రజలకు పరిచయం చేయాలంటే విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అమలు జరిగిందన్నారు. గతంలో పేదవాడికి సహాయపడినటువంటి ఈ వ్యవస్థకు జవాబుదారీతనం లేక, సరైన రికార్డ్స్ లేకపోవడం వల్ల పలు అవినీతి కార్యకలాపాలు జరిగాయని, అందుకే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ మూడు వ్యవస్థల్ని కంప్యూటరైజేషన్ చేయాలని నిర?యం తీసుకుని సీఎంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే పీఏసీఎస్ లను కంప్యూటరైజేషన్ చేయడం జరిగిందన్నారు. కమర్షియల్ బ్యాంక్స్ అన్నీ కూడా నేడు కంప్యూటరైజేషన్ అయిన కారణంగా మనం ఎందుకు చేయలేకపోతున్నామని




భావించి కేంద్ర ప్రభుత్వ సహాకారంతో ఈ మహాయజ్ఞాన్ని పూర్తిచేసామన్నారు. ప్రస్తుతం జరుగుతున్నటువంటి ఆడిటింగ్ పని పూర్తవ్వగానే ఆన్లైన్లో ట్రాన్సాక్షన్స్ అదే విధంగా కొత్తగా మెంబర్స్ ను చేర్చుకునే కార్యక్రమాన్ని డీసీసీబీ, పీఏసీలు మొదలుపెట్టాలని సూచించారు. ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా ఒక మెంబర్ గా సొసైటీలో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

**డ్రాక్రా గ్రూప్ లావాదేవీలు జరిగేలా ప్రత్యేక చర్యలు** రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక భరోసాను ఇచ్చేందుకు డ్వాక్రా వ్యవస్థని సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టారని నేటికి ఆ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. దేశానికి ఒక ఆదర్శవంతమైనటువంటి వ్యవస్థగా తయారు చేసి, దాదాపుగా కోటి మంది మహిళలు ఈ వ్యవస్థలో భాగస్వామ్యులుగా ఉంటూ 42 వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే ఈ లావాదేవీలు ఎక్కువగా ప్రైవేట్ బ్యాంక్స్ లో జరుగుతున్నాయని, ఆప్కాబ్ బ్యాంకులలో మరింత వేగంగా ట్రానార్స్ అయ్యేలా, డ్రాక్రా లావాదేవీలు జరిగేలా చర్యలు చేపట్టేందుకు సీఎం చంద్రబాబు తో మాట్లాడి ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ బ్యాంక్ ల కంటే తక్కువగా మహిళలకు తక్కువ వడ్డీకి రునాలు అందేలా పూర్తిస్థాయిలో కృషి చేద్దామని అన్నారు. అందరం కలిసికట్టుగా ఈ రంగాన్ని పూర్తిగా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆప్కాబ్ సేవలు రాష్ట్ర అభివృద్ధిలో అమూల్యమైనవని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ జీ వీరాంజనేయులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, ఆర్సీఎస్ అమర్ బాబు, ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్ రెడ్డి , నాబార్డ్ సీజీఎం గోపాల్ , జిల్లాల డిసిసిబి చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

**కలెక్టర్ పరిష్కార వేదిక కార్యక్రమంలో. జాయింట్ కలెక్టర్కు పిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే లు**

బనగానపల్లె ఆగష్టు 4 పల్లె వెలుగు జిల్లాలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల మీద వైసీపీ మాజీ శాసనసభ్యులు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ విష? చరణ్ కు ఫిర్యాదు చేశారు.బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర రెడ్డి ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపి రెడ్డి , ఎమ్మెల్సీ ఇసాక్ భాష లు జాయింట్ కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు బ్లాక్ మార్కెట్ కు యూరియాను టిడిపి నాయకులే బ్లాక్ మార్కెటకు తరలిస్తున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ఆర్బిసి, కేసి కెనాల్, బోర్ల కింద ఎక్కువ శాతం రైతులు వరి పంటను పండిస్తున్నారని

రైతు భరోసా కేంద్రాల వద్ద యూరియా లభించక పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయితే రైతు భరోసా కేంద్రాల వద్ద తెలుగుదేశం పార్టీ అనుచరులకే కూటమి ప్రభుత్వం యూరియాను అందిస్తున్నదని జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ కూడా యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జిల్లా మంత్రులకు రైతుల సమస్యలు పట్టవా అని పిర్యాదులో పేర్కొన్నారు. అదేవిదంగా బనగానపల్లె లో గత నెల 31 వ తేదీన బనగానపల్లె పట్టణం పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ అక్రమ కూల్చివేత పై జిల్లా జాయింట్ కలెక్టర్ విష? చరణ్ కి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



పిర్యాదు చేశారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్. అక్రమ కూల్చివేత మీద సమగ్ర రిపోర్టు తెప్పించుకుంటానని అక్రమ కూల్చివేత కు సంబంధించి బాధ్యుల మీద చర్యలు తీసుకుంటా అని జిల్లా జాయింట్ కలెక్టర్ విష? చరణ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి కి తెపినట్లు వారు తెలిపారు.

# ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.

**ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ పిలుపు.**

కేసముద్రం, ఆగస్టు 04 పల్లె వెలుగు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై ప్రధానంగా లేబర్ కోడ్స్ రద్దు, పని గంటల తగ్గింపు, కనీస వేతనాలపై మరిన్ని సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం అమీనాపురంలో నిర్వహించిన ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను రూపొందిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ముమ్మరం చేసిందన్నారు. ముఖ్యంగా రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా రైతులకు భూమిపై హక్కులు నిరాకరిస్తూ కార్మిక వర్గానికి ఉన్న




మౌళిక హక్కులను రద్దు చేస్తూ, మూడు నెలల సాగు చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగానికి భిన్నంగా దాని ఆధారంగా వచ్చిన చట్టాలను, భారత ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను బుట్ట దాఖలు చేస్తూ కనీస వేతనాలను సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితులు వర?నాతీతమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సార్వత్రిక సమ్మెలు చేపట్టిందని దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలపై కార్మిక వర్గం బలమైన సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 16, 17 తేదీలలో కేసముద్రం మండల కేంద్రంలో జరిగే ఐఎఫ్టియు రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో తగిన ఉద్యమ కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఆగస్టు 16, 17 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా కార్మికులు, వ్యాపార, వాణిజ్య, వర్తక వర్గాలు సహకరించి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వత కోటేష్, శివారపు శ్రీధర్, సీనియర్ నాయకులు హెచ్ లింగ్యా, ఏపూరి వీరభద్రం, ఎం నాగేశ్వరరావు, జబ్బార్, తేజావత్ శోభన్, అల్లి యాకాంబరం, బట్టమేకల రాజు, మిట్టగడుపుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత.**

కేసముద్రం, ఆగస్టు 04 పల్లె వెలుగు: పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కేసముద్రం తహశీల్దార్ కార్యాలయంలో ఏఐసిటియు కార్మిక సంఘం అనుబంధ మధ్యాహ్న భోజనం వర్కర్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ పాఠశాలలో వంటలు వండడానికి కట్టెలు దొరకడం కష్టంగా ఉందని, పొగ ద్వారా కండ్లు దెబ్బతింటున్నాయని కట్టెలకు బదులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితగ్యాస్ అందజేయాలన్నారు. ప్రతి నెల బిల్లులు ఇవ్వాలని, కోడిగ్రుడ్ల ధరలు పెరగడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ధరలు పెంచి ఇవ్వాలని అన్నారు. విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. వంట గదులు లేని పాఠశాలల్లో తక్షణమే వాటిని నిర్మించాలని, వీటి సాధన కొరకు దశల వారి పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.సరిత, వి.సారమ్మ, ఎండి అలీమా, కొమురమ్మ, విజయలక్ష్మి, వెన్ను ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## నవతెలంగాణ తాడ్వాయి మండల రిపోర్టర్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి...**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) ఆగస్టు 4 : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన నవ తెలంగాణ మండల రిపోర్టర్ తమ్మల్ల సమ్మయ్య బ్రెయిన్ స్ట్రోక్ తో నిన్న రాత్రి చనిపోయిన అతని మరణ వార్త విని మమ్మల్ని ఎంతోగాను కలిచి వేసింది అని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జెడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి గారు ఆవేదన వ్యక్తం చేశారు.. గత కొన్ని సంవత్సరాల నుంచి నవతెలంగాణ దినపత్రికలో పని చేస్తూ ప్రజల యొక్క ఆదరణ అభిమానాలు పొందారు. మృదువి స్వభావం గల వ్యక్తి. ప్రతి ఒక్కరినే కలుపుకపోయే వ్యక్తిత్వం. మంచికి మారుపేరు, వారు కొనియాడారు తన ఇంటి వద్ద పడిపోగా హనుమకొండ లోని ఏకశిల హాస్పటల్ కు తరలించి అక్కడ వైద్యం అందించగా వైద్యులు అతనికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని అత్యవసరంగా నిమ్స్ కు తరలించాలని కోరగా హుటా హుటిన నిమ్స్ కు తరలించిన తర్వాత వైద్యం అందిస్తుండగా హఠాత్తుగా చనిపోవడం జరిగిందని ఈ వార్త విని దిగ్రారేతి లోనయానని బడే నాగజ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు.వీరి జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోలేనివి.. భౌతికంగా మీరు లేకపోయినా, అవి ఎప్పుడు మాతో ఉంటాయి అని అన్నారుమిమ్మల్ని కోల్పోయామన్న వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది.మీకు మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను.బిఆర్ఎస్ పార్టీ తరుపున మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తున్న అన్నారు.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు





## పనిచేయని మొబైల్ ఫోన్లు మాకెందుకు..

**ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ, సిఐటియు)**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 4 పల్లె వెలుగు అంగన్వాడీ టీచర్స్ కు ఇచ్చిన మొబైల్ ఫోన్ లు పనిచేయడం లేదని తిరిగి ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి అంగన్వాడి టీచర్లు సోమవారం అందజేశారు. పని భారం పెంచి , అనేక యాప్ లను ప్రవేశపెట్టి ఇబ్బందులకు గురి



చేస్తున్నారని వారు తెలిపారు. విధి నిర్వహణలో నెట్వర్కు పని చేయక, అదనపు భారంతో పనిచేస్తున్న యాప్ లు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం ఇచ్చిన గడువు లోపల ఆన్ లైన్ చేయాలని లేదంటే మెమోలు జారీ చేస్తామని పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కనీస వేతనం, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాటివిటీ, 26 వేల వేతనము అమలు చేసి, ఫేస్ యాప్ లను రద్దు చేయాలని కోరారు. పనిచేసే మొబైల్ ఫోన్ లు ఇవ్వాలన్నారు. అదనపు పనులు కల్పిస్తూ వేధించకుండా పనిభారాన్ని తగ్గించాలంటూ కోరారు. సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ తా ళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు పని చేయండి సిమ్ లు ఫోన్లు ప్రభుత్వం అప్పగించిందని సక్రమంగా పనిచేయకపోవడంతో వారి సొంత మొబైల్ ఫోన్ నుంచి డేటా అప్లోడ్ చేస్తూ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు.

**చంద్రకళ, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్..** అదనపు యాప్ లు ప్రవేశపెట్టి పనిచేయని మొబైల్ లో నేరాలను నమోదు చేయాలని కోరడం ద్వారా పలు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ప్రస్తుతం 4 జి సిమ్ కార్డులు, మొబైల్ ఫోన్ లు తీసుకు 5 జీ సిమ్ లను ఇవ్వాలన్నారు. ఫేస్ రికగ్నిషన్ యాప్ ను రద్దు చేయాలని విన్నవించారు. వివిధ గ్రామాలలో పనిచేస్తున్న అంగన్ వాడి టీచర్లు కూడా మొబైల్ ఫోన్లు వెనక్కి ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అధ్యక్షులు రాజ్యలక్ష్మి అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో వైయస్ఆర్‌సీపీకి జనం బ్రహ్మరథం

ఒంటిమిట్ట పల్లె వెలుగు ఆగస్టు 4 ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లిలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి మద్దతుగా శివశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వైయస్ఆర్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి, రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి ప్రచారంలో పాల్గొని



ఇంటింటికి తిరుగుతూ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలల కావస్తున్నప్పటికీ నెరవేర్చలేదని ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ఈ ఉప ఎన్నికలు పోటీ చేస్తున్న ఇరగమ రెడ్డి సుబ్బారెడ్డికి ఓటు వేసి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకల రాజేశ్వరి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శివశంకర్, కూండ్ల ఓబుల్ రెడ్డి, శివారెడ్డి, రామ సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, దశరథ రామిరెడ్డి, మేడ నందకిషోర్ రెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నాగార్జున రాజు, దొగ్గల మధుసూదన్ రెడ్డి, మురళి, సిద్ధవటం జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, శివ నారాయణ, .స్థానిక వైఎస్ఆర్పిపి నాయకులు ఎర్రం నాయుడు, కదరయ్య నాయుడు, భద్రయ్య, జెసిబి సుబ్బారెడ్డి, మల్లీ రెడ్డి, బుడ్డి శ్రీనివాసులు నాయుడు, చైతన్య, కదిరి ప్రసాద్, జై చంద్ర, నడిపయ్య, చెన్నయ్య, నాగయ్య, మధు, మనోహర్ నాయుడు, తదితరులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఫ్యాక్షన్ జోన్ సీఐ ప్రభాకర్ రెడ్డి

మహానంది ఆగస్టు 04పల్లె వెలుగు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్యాక్షన్ జోన్ సీఐ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది గ్రామంలోని ఈశ్వర్ నగర్ కాలనీలో మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డితో కలిసి ఫుట్ పెట్రోలింగ్



నిర్వహించారు.ప్రజలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ప్రజలందరూ అల్లర్లకు,గొడవలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ధర్నా కరపత్రాలు ఆవిష్కరణ.

**ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు పిలుపు.**

కేసముద్రం, ఆగస్ట్ 04 పల్లె వెలుగు: విద్యారంగంలో పేరుకుపోయిన అనేక విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రోసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కరపత్రాలను టిపిటిఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలని, పిఆర్సీ అమలు చేయాలని, డిఏలు ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయడం లాంటి అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని, సత్వరమే పరిష్కరించాలని సంఘాలు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించినప్పుడే సమస్య పరిష్కారం కోరుతూ సంఘాలు చివరి అస్త్రంగా ధర్నాలు నిర్వహిస్తాయని, ఆ సమయంలో ఉపాధ్యాయ బలం చూపించకపోతే ఈ సమస్యలు ఎన్నటికీ పరిష్కరించబడవని సూచించారు. సంఘాలు నిర్వహించే ధర్నాలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుందని, ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారాన్ని తీసుకుంటుందని వివరించారు. ధర్నాలలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొంటే సమస్యల తీవ్రతను గుర్తించి సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరిస్తాయని, ఒకవేళ ధర్నాలు విజయవంతం కాకుంటే ప్రభుత్వం సమస్యలను పట్టించుకోదని, ఎన్నటికీ పరిష్కరింపబడవని ఉపాధ్యాయులను హెచ్చరించారు. ప్రభుత్వం కూడా ఇంకా మొండిగా వ్యవహరిచొద్దని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీసం నర్సయ్య, సభ్యులు అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ పాల్గొన్నారు.



# బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలి.

## బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) ఆగస్టు 4 : బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని, బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ – %శ×% ముగింపు సమావేశం జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనది అని, అతి సున్నితమైన బాల్యానికి, వారి హక్కుల పరిరక్షణకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ – %శ×% భాగంగా సోషల్ డ్రైవ్ లో పాల్గొని 63 మంది చిన్నారులను రక్షించిన సిబ్బందిని అభినందించారు. వారందరినీ ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ వారి స్థితిగతుల ఆధారంగా వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవని, జిల్లాను బాలకార్మిక రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ వంతు పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న చిన్నారుల్లో ఒత్తిడిని నివారించేందుకు ప్రత్యేకంగా చేపట్టిన "బాల్యం పై భరోసా" కార్యక్రమం సాగుతున్న తీరుతెన్నులను సంబంధిత టీం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలను సునిశితంగా పరిశీలించి అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, ఒత్తిడిలో ఉన్న చిన్నారులను గుర్తించి జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాల్లో ఉన్న వివిధ సమస్యలను కేటగిరీల వారీగా విభజించి నివేదికను రూపొందించి సమర్పించాలని సూచించారు. ముందుగా ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారి తుల రవి స్వాగతోపన్యాసం చేస్తూ ఆపరేషన్ ముస్కాన్ – %శ×% లో భాగంగా పోలీస్, కార్మికశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగము %డ% చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది జులై 1%ర్% తారీఖు నుండి జులై 31%ర్% వరకు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారని అన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కేటగిరీలకు చెందిన 63 మంది చిన్నారులను సంరక్షించడం జరిగిందని తెలిపారు. ఈ సందరరేగా ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ గా వ్యవహరించిన డి.ఎస్.పి కిషోర్ మాట్లాడుతూ, జిల్లాలో ములుగు %డ% ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలు ఎంతో సమన్వయంతో నిర్వహించారని అన్నారు. ఫీల్డ్ లో రెస్క్యూ చేసిన పిల్లలను పనిలో పెట్టుకున్నవారిపై చట్టపరంగా కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ సందరరేగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి %జీ%. ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలో బాల



కార్మికులు, ఒప్పంద బాల కార్మికులు, బడి బయటి బాలలు, బాల్య వివాహాలు, ( పి ఓ సి ఎస్ ఓ ) వంటి వివిధ కేటగిరీలకు చెందిన 63 మ%శీ%ది బాల బాలికలను రక్షించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా బాల కార్మికులు గా గుర్తించిన 22 మంది పిల్లలకు సంబంధించి 15 మంది ఓనర్లపై సహాయ కార్మిక అధికారి సమన్వయం తో కేసులు పెట్టి 15 ఎఫ్ ఐ ఆర్ లు, కార్మిక శాఖ పరిధిలో 7 ఐ ఆర్ లు చేయడం జరిగిందని వివరించారు. ఈ 63 మంది చిన్నారుల విషయంలో బాలల న్యాయ చట్టం ను అనుసరించి తదుపరి ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ములుగు సహాయ కార్మిక అధికారి వినోద, ఏటూరునాగారం పోలీసు సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీసు సిబ్బంది ఎస్ఐ ఇమ్మాన్యుయేల్ %డ% టీం, జిల్లా బాల పరిరక్షణ విభాగము పి ఓ లు కృష?వేణి, హరిక ృష?, సంజీవ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ నరేష్, సఖి ( ఓ ఎస్ సి) సి ఎ లావణ్య, డి హెచ్ ఈ డబ్ల్యూ డి ఎం సి రమాదేవి ఆయా విభాగాల క్షేత్ర స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ మరియు గర్భిణి అబార్షన్.. మృతి కేసులో ముగ్గురు అరెస్ట్.

## రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం.

నందికొట్కూరు ఆగస్టు 4(పల్లె వెలుగు బీరావోలు గ్రామానికి చెందిన గుజ్జుల శ్రీవాణి నాలుగు నెలల గరవేతి మ ృతి కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సిఐ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. సోమవారం పత్రికా ప్రకటనలో ఆయన నాలుగు నెలల గరవేతి లింగ నిర్ధారణ, అబార్షన్ వికటించి మహిళ మ ృతి కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పగిరాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన గుజ్జుల శ్రీవాణి నాలుగు నెలల గరవేతి అన్నారు. తన భర్త అత్తమ్మ కలిసి నందికొట్కూరు పట్టణంలోని ఆర్.ఎం.పి గీతా రాణి ని లింగం మరియు అబార్షన్ కోసం సంప్రదించారు. ఆమె సహకారంతో కర్నూల్ పట్టణంలో రక్షా హాస్పిటల్ నందు స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేసి లింగ నిర్ధారణ చేయించడం జరిగిందన్నారు.

# ప్రజావాణికి 65 ఫిర్యాదులు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) ఆగస్టు 4 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గ ృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 07, పెన్షన్ 09, ఇతర శాఖలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే సంపూర్ణతా అభియాన్ లో అవార్డు..



ములుగు జిల్లా బ్యూరో(పల్లె వెలుగు ) ఆగస్టు 4: సమిష్టి క ృషితోనే సంపూర్ణతా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( ఎస్ ఇ ఆర్ పి ), తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 2న హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన లి"సంపూర?త అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమం"లిలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, రాష్ట్ర గవర్నర్ జిషు? దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందరరేగా ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి క ృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివ ృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు. అదే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు టీ జీవో ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కూడా సంఘం తరపున సత్కరించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ"పనినే పరమావధిగా భావించి, అంకితభావంతో పనిచేస్తే సేవకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవోఎస్ జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరాజ్, కొమురయ్య, శిరీష, రాజు, విజయభాస్కర్, శైలజ, యశ్వంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.




## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) ఆగస్టు 4 : జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గురించి జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సంధరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆగస్టు 11 న జరిగే జాతీయ నులి పురుగుల నివారణదినోత్సవ కార్యక్రమంలో ప్రతి పిల్లవాడికి అల్బెందాజోల్ మాత్రలను మింగించి పిల్లలలో నీ రక్తహీనతను నిర్మూలించవచ్చునని, బహిర్గత మలవిసర్జన మూలంగా నేలలో హెల్మెంతటిక్ పరేసైట్ వల్ల నేల కాలుష్యము ఏర్పడుతుందని, పిల్లలు మట్టిలో ఆడినప్పుడు చేతులు శుభ్రంగా చేసుకోకపోవడం వలన, మల– విసర్జనప్పుడు పాదరక్షకులు ధరించకపోవడం వలన నులిపురుగులు పిల్లల జీర? వ్యవస్థలోని చిన్న ప్రేగులో చేరి, భుజించిన ఆహారంలోని పోషక పదార్థాలన్నీ , ఈ నులిపురుగులే తినడం వలన పిల్లలలో రక్తహీనత ఏర్పడుతుందని వివరించారు. అందుకే బహిర్గత మలవిసర్జన వల్ల కలిగే నష్టాలపై గ్రామాలలో విస్తృతమైన అవగాహన ప్రజలకు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ ,ఐసిడిఎస్, పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ మొదలగు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతీయ నుదుపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్లను ఏర్పాటు చేసుకొని మండలాల వారిగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై గ్రామాలలో విస్త ృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.

**ప్రతి గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణ** దినోత్సవం పై, టామ్ –టామ్ చేయించాలని పంచాయతీరాజ్ శాఖ ను కోరారు. ఈ సందరరేగా.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, ఆగస్టు 11న నులిపురుగుల జాతీయ నులిపురుగుల నీవారణ దినోత్సవం మరియు ఆగస్టు 18న మాపఫుబి రౌండ్ గా నిర్వహిస్తున్నామని, ఆల్బెండజోల్ మాత్రలను కార్యక్రమంలో 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మింగించడం జరుగుతుందని, ఈ నులిపురుగుల వల్ల పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు విరోచనాలు తో పాటు ,పిల్లలలో శరీర మరియు మానసిక పెరుగుదల లోపిస్తుందని, 1బి2 సంవత్సరం గలిగిన పిల్లలకు 1/2 మాత్రను చూర?ం చేసి పాలలో గాని నీటిలో గాని కలిపి మింగించాలనీ,2బి3 సంవత్సరాలుగా పిల్లలకు ఒక మాత్రను చూర?ం చేసి పాలలో గాని నీటిలో గాని కలిపి తాగించాలనీ,3బి19 సంవత్సరాలు గలిగిన పిల్లలకు ఒక మాత్రను మధ్యాహ్నము అన్నం తిన్న తర్వాత నమిలి మింగించాలని, మాత్రలను మింగించే ముందు పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు శుభ్రం చేసుకునే దశలపై, అన్నం తినే ముందు మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రపరుచుకునే విషయాలపై అవగాహన కల్పించాలని, సంబంధిత అధికారులను కోరారు. ఈ సందరరేగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ప్రభుత్వ స్కూల్లో 452, కళాశాలలు 19 ప్రైవేట్ స్కూల్స్ 37, అంగన్వాడి బడులు 639 ఉన్నాయని మొత్తం 72, 310 విద్యార్థులకు ఈ కార్యక్రమం కింద ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో 482 ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్ 606, ఆరోగ్యశాఖ లో ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు సూపర్వైజర్స్ ఆర్ బి ఎస్ కే డాక్టర్స్ మరియు సిబ్బంది మొత్తం 275 మంది ఈ కార్యక్రమంలో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు ఆర్డిఓ వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు, డెమో సంపత్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆరాధన ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ భార్గవి



మంత్రాలయం,న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ సప్త ఆరాధన మహొూత్సవాల ఏర్పాట్లను ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఉత్సవ వాలకు రానున్న భక్తుల రద్దీ ద ృష్యా తుంగభద్ర నది తీరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను, శ్రీ మఠం ఆవరణంలో పెరిగే భక్తుల రద్దీ గురించి సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. కట్టు దిట్టమైన భద్రత మధ్య శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు డీఎస్పీ భార్గవి శ్రీ మంచాలమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ఆగస్టు 4 : స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి



తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, , కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో పిడుగు... హడలిపోయిన ప్రజలు

**గచ్చిబౌలిలో తాటిచెట్టుపై పిడుగుపాటు**

**ఖాజాగూడ ల్యాంకో హిల్స్ సర్కిల్ వద్ద ఘటన**

**భారీ శబ్దంతో భయభ్రాంతులకు గురైన స్థానికులు**

**పిడుగు ధాటికి మంటలు చెలరేగి కాలిపోయిన చెట్టు**

**జనసంచారం తక్కువగా ఉండటంతో తప్పిన పెను ప్రమాదం**

హైదరాబాద్ మహానగరంలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షం ఒక్కసారిగా భయానక వాతావరణాన్ని స ృష్టించింది. నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలిలో భారీ శబ్దంతో పిడుగు పడటంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, గచ్చిబౌలి పరిధిలోని ఖాజాగూడ ల్యాంకో హిల్స్ సర్కిల్ వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. అక్కడ ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకుకు ఎదురుగా ఉన్న ఓ తాటిచెట్టుపై ఉరుములతో కూడిన వర్షం మధ్యలో ఒక్కసారిగా పిడుగు పడింది. పెను శబ్దంతో పాటు వెలుగులు విరజిమ్మడంతో సమీపంలోని వాహనదారులు, స్థానిక నివాసితులు తీవ్రంగా భయపడ్డారు. ఏం జరిగిందో తెలియక కొందరు భయంతో పరుగులు తీశారు. పిడుగుపాటు తీవ్రతకు తాటిచెట్టు పైభాగంలో మంటలు చెలరేగి, చెట్టు పాక్షికంగా కాలిపోయింది. వర్షం కురుస్తున్న సమయం కావడంతో జనసంచారం కాస్త తక్కువగా ఉంది. దీంతో ఎవరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగర నడిబొడ్డున ఇలాంటి ఘటన జరగడంతో స్థానికంగా కాసేపు ఆందోళనకర వాతావరణం నెలకొంది.



# బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్యవసర సమావేశానికి తరలి రావాలి

## కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న కాంగ్రెస్ నాయకుల యొక్క దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని కోరుతూ.... కాకులమర్రి లక్ష్మణ్ బాబు. బి ఆర్ ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు బడే నాగజ్యోతి. ములుగు నియోజకవర్గ ఇన్చార్జి.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ఆగస్టు 4 : హైదరాబాదులోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కాలేశ్వరం ప్రాజెక్టు మీద పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ దిశా నిర్దేశం చేయనున్నారు. బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ ఆర్థిక మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పవర్ ప్రజెంటేషన్ ద్వారా చెప్పిన విషయాలు ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రసారాన్ని వీక్షించే విదంగా ఎర్పట్లు చేయనైనది. ఆ ప్రసరాలను విని రాబోవు కాలంలో జరిగే రాజకీయ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలనే అంశం మీద కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని కోరుతున్నాము. కావున ఈ కార్యక్రమానికి ములుగు నియోజకవర్గం నుండి అన్ని మండలాల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సహకార సంఘాల చైర్మన్లు,





డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు హాజరై విజయవంతం చేచగలరు. అని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు

## బీసీ రిజర్వేషన్లు.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి కీలక ప్రకటన!

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పినప్పుడు, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదని, పూర్తిగా బీసీలకే రిజర్వేషన్లు ఇస్తే తాము పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో చేసినట్లే ఢిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మరని ఆయన అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com